**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:340 | మంగళవారం జూలై 14, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఇరాన్ హిట్‌లిస్ట్‌లో.. ట్రంప్, నెతన్యాహు, మెలోనీ

### యూఎస్ బేస్‌లపై ఇరాన్ దాడులు..

పశ్చిమాసియాలో యుద్ధం ఆగినట్టే కనిపించినా.. ఇటీవల మళ్లీ ఘర్షణలు తీవ్రరూపం దాల్చాయి. ఇరాన్, అమెరికా పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే హర్మూజ్‌లో ప్రయాణిస్తోన్న నౌకలపై ఐఆర్‌జీసీ దాడులు చేయడం తాజా ఉద్రిక్తతలకు మరింత ఆజ్యంపోసింది.



2లో

## రష్యా నుంచి భారత్‌కు రికార్డు చమురు దిగుమతులు

**రిఫైనరీలకు భారీగా పెరిగిన సరఫరా: మన దేశ నెలవారీ ముడిచమురు దిగుమతులు జూన్‌లో 5.4% పెరిగాయి.**




2లో

దిల్లీ: జూన్‌లో రష్యా నుంచి మన దేశానికి చమురు దిగుమతులు రికార్డు గరిష్ఠానికి చేరాయి. రష్యా మొత్తం చమురు ఎగుమతుల ఆదాయం తగ్గినప్పటికీ.. మే నెలతో పోలిస్తే జూన్‌లో రష్యా నుంచి మన దేశ దిగుమతులు 34% పెరిగినట్లు సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ (సీఆర్ఈఏ) తాజా నివేదికలో వెల్లడించింది. జూన్‌లో రష్యా నుంచి 5.5 బిలియన్ యూరోల విలువైన శిలాజ ఇంధనాలను మనదేశం కొనుగోలు చేసింది. ఇందులో ముడిచమురు వాటా అత్యధికంగా 83% (4.5 బిలియన్ యూరోలు)గా నమోదైంది. పెట్రోలియం ఉత్పత్తులు (488 మిలియన్ యూరోలు), బొగ్గు (444 మిలియన్ యూరోలు) తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

## ముంబై ఆస్పత్రిలో పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం దేవేంద్ర ఫడణవీస్



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలిసిందే. అనంతరం ముంబైలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆస్పత్రికి వెళ్లి పవన్ కల్యాణ్‌ను పరామర్శించారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిని ఫడణవీస్ అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. శస్త్రచికిత్స అనంతరం వైద్యులు అందిస్తున్న చికిత్స, ఆరోగ్య పరిస్థితిపై కూడా వివరాలు ఆరా తీశారు. తన ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఆస్పత్రికి వచ్చి పరామర్శించినందుకు దేవేంద్ర ఫడణవీస్‌కు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ భేటీ సందర్భంగా ఇద్దరు నాయకులు కాసేపు ఆత్మీయంగా పలుకరించుకున్నట్లు తెలుస్తోంది.పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకుంటున్నారని ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తవడంతో అభిమానులు, జనసేన కార్యకర్తలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

2లో

## కాళేశ్వరం ప్రాజెక్టుపై మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన

కాళేశ్వరం ప్రాజెక్టుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన టెస్టింగ్ ప్రాసెస్ దాదాపు పూర్తి కావొచ్చిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మూడు బ్యారేజీలకు మరమ్మతులు చేసి పునరుద్ధరించేందుకు ఐఐటీ బాంబే ద్వారా రీడిజైన్ చేస్తున్నామన్నారు. వచ్చే వేసవి నాటికి పనులు పూర్తి చేసి.. తర్వాత నీటిని నిల్వ చేసి బ్యారేజీలను వినియోగంలోకి తీసుకొస్తామన్నారు.కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయడం లేదంటూ ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని చెప్పారు.



## తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనను నిరాకరించిన సుప్రీంకోర్టు



2లో

## అమెరికా వాణిజ్య ఒప్పందం.. ఆ వార్తలు అవాస్తవం: గోయల్



2లో

దిల్లీ: అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని భారత్ తిరస్కరించినట్లు వచ్చిన వార్తల్ని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ఖండించారు. అవన్నీ తప్పుడు వార్తలని, నిరాధారమైనవని కొట్టిపారేశారు. ఈ మేరకు

## రావణ్ కేసులో విచారణకు హాజరైన ఛానల్ సీఈవో





గన్నవరం: జోసెఫ్ అలియాస్ రావణ్ కేసులో యూట్యూబ్ ఛానల్ సీఈవో గమన పోలీసుల విచారణకు హాజరయ్యారు. విచారణకు రావాలని గతంలో గమనకు గన్నవరం పోలీసులు నోటీసులు ఇచ్చారు. దీంతో గన్నవరం డీఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. గంట నుంచి పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. రావణ్‌తో ఉన్న సంబంధాలపై ఆరా తీస్తున్నారు.

## ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల పునరుద్దరణ పనులను ప్రారంభించిన చంద్రబాబు



2లో

## పోలవరం ప్రాజెక్టును సందర్శించిన సీఎం చంద్రబాబు





పోలవరం: ఏపీ సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. తొలుత విహంగ వీక్షణం ద్వారా ప్రాజెక్టు పరిసరాలను పరిశీలించారు. ప్రాజెక్టు స్పిల్ వే నుంచి గోదావరి వరద నీటి ప్రవాహం, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్ మధ్య జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టులోని ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ గ్యాప్ 1, గ్యాప్ 2లతో పాటు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రం పనులను సీఎం చంద్రబాబు పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను సీఎం పరిశీలించారు. ఆయన వెంట మంత్రులు నిమ్మల రామానాయుడు, పార్థసారథి, ఉన్నతాధికారులు ఉన్నారు.

# సంపాదకీయం

## హే రామ్.. హే రావణ్.. ఇంత విద్వేషమా?

హే రామ్! హే రావణ్!... ఇంత విద్వేషాలు అవసరమా? కుల, మత, ప్రాంతాల వారీగా ఏమిటీ విష జ్వాలలు? తెలుగునాట, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు ఎవరి కోసం? విద్వేషపూరిత వాతావరణం సృష్టిస్తున్నది ఎవరు? దీనివల్ల ఎవరికి ప్రయోజనం? సోషల్ మీడియాను ఇంతలా దుర్వినియోగం చేస్తున్నది ఎవరు? భూమి మీద ఉన్నవారు సరిపోలేదని పురాణాల్లోని పాత్రలను కూడా వివాదాల్లోకి లాగాల్సిన అవసరం ఎవరికొచ్చింది? వాల్మీకి విరచిత రామాయణంలోని శ్రీరాముడిని, రావణ బ్రహ్మను కూడా తుచ్ఛ రాజకీయాలకోసం ముడి సరుకుగా వాడుకోవడం ఏమిటి? హిందువులు దైవ స్వరూపుడిగా కొలిచే శ్రీరాముడిని కించపరిస్తే వచ్చేది ఏమిటి? ఆ క్రమంలో రావణ బ్రహ్మను కూడా వాడుకోవడం ఏమిటి? పురాణాలను వివాదాస్పదం చేయడం వలన ప్రయోజనం ఏమిటి? వ్యాసుడు రచించిన మహాభారతంలోని సంఘటనలు, సన్నివేశాలను కూడా కించపరచడం ఏమిటి? ఈ పోకడలు అభ్యుదయ భావాలకు చిహ్నమా? హేతువాదానికి దీన్ని ప్రాతిపదికగా చెప్పుకోవచ్చా? ఎవరికోసమో ఇంకెవరో ఇంత సంకుచితంగా ఆలోచించడం, విద్వేషాలను ప్రచారం చేయడం ఆదర్శ భావాలకు ప్రతీక అవుతుందా? తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పుష్కర కాలం దాటినా తెలంగాణ వాదులమని చెప్పుకొనే కొందరికి ఆంధ్రా వారిపై అంత అక్కసు ఎందుకు? ఆంధ్రా వారికి తెలంగాణ వాదులపై కినుక ఇంకా అవసరమా? ఒకటి రెండు రాజకీయ పార్టీలకోసం ప్రజల మధ్య విభజన గీతలు గీస్తూ విద్వేషాలను ఎగదోయడం ఏమిటి? రాజకీయ విమర్శలకు--వ్యక్తిగత దూషణలకు మధ్య తేడా ఉండదా? ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలో కూడా చోటుచేసుకుంటున్న తాజా పరిణామాల నేపథ్యంలో ఈ ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. భాష--యాసలను కించపరచడం ఎలా అభ్యంతరకరమో హిందూ మత గ్రంథాలను అవమానించడం కూడా అంతే ఆక్షేపణీయం. ఈ పోకడల వల్ల ఒకటి రెండు రాజకీయ పార్టీలకు తాత్కాలిక ప్రయోజనం చేకూరవచ్చుగానీ దీర్ఘకాలంలో దాని వల్ల కలిగే అనర్థాల గురించి ఆలోచించరా? అధికారంలోకి రావాలనుకుంటున్న వారికిగానీ, అధికారంలో ఉన్నవారికిగానీ ఈ ధోరణులను అరికట్టాల్సిన బాధ్యత లేదా? సంక్షేమ పథకాల పేరిట అడ్డగోలుగా ఉచితాలను ప్రకటిస్తూ ప్రజలను సోమరిపోతులుగా చేయడమే కాకుండా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేసిన, చేస్తున్న రాజకీయ పార్టీలు... ఇప్పుడు మత ప్రాతిపదికన ప్రజలను చీల్చి ఏమి సాధించాలనుకుంటున్నాయి? కారణం ఏమైనా కొంతమంది యువతీ యువకులు రాజకీయ పార్టీల చేతిలో పావులుగా మారి సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోతున్నారు. తెలంగాణలో మరుగునపడుతున్న తెలంగాణ సెంటిమెంటును రగిలించడానికి ప్రయత్నం జరుగుతుండగా, ఆంధ్రప్రదేశ్‌లో కుల మత ప్రాతిపదికన విభజన సృష్టించే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో జోసెఫ్ అలియాస్ రావణ్ అనే వ్యక్తి సోషల్ మీడియా వేదికగా చేసిన వీడియోలు, వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదం అయ్యాయి. ఈ వివాదం చినికి చినికి గాలివానగా మారింది. పోలీసులు అతడిని 'ఉపా' చట్టం కింద అరెస్టు చేశారు. దీంతో రావణ్ అనే వ్యక్తికి అనుకూలంగా, వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఎవరికి తోచినట్టు వారు పోస్టులు, వీడియోలు పెడుతున్నారు. మరోవైపు తమ మత గ్రంథాలను, దేవుళ్లను కించపరచడంపై హిందువులు మండిపడుతున్నారు.రాజకీయ ప్రయోజనాల వేటలో మత గ్రంథాల జోలికి వెళ్లడం ఎందుకో? రంధ్రాన్వేషణ చేయడం మొదలు పెడితే ప్రతి మత గ్రంథంలోనూ లోపాలు కనిపిస్తాయి. రామాయణంలోని రాముడిని హిందువులు దైవంగా పూజిస్తారు. అలాంటి శ్రీరాముడిని కించపరుస్తూ మాట్లాడటం వల్ల హిందువులు సహజంగానే బాధపడతారు.

## ఇంకా పూర్తికాని చించినాడ బ్రిడ్జి మరమ్మతులు

### విద్యార్థులు, ప్రయాణికులకు తప్పని తిప్పలు





**పాలకొల్లు జులై 13 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

సుమారు 10 నెలల క్రితం బేరింగ్ రిపేర్ల నిమిత్తం భారీ వాహనాల రాకపోకలకు బ్రేక్ పడిన విషయం అందరికీ తెలిసినదే ఈ వంతెన 216 రహదారికి అనుసంధానమై ఉండడంతో రద్దీ ఎక్కువగా ఉంటుంది ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న చించినాడ బ్రిడ్జి రిపేర్ పనులు పూర్తికాకపోవడంతో విద్యార్థులు, స్థానిక ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రిడ్జిపై వాహనాల రాకపోకలకు ఇంకా పూర్తి స్థాయిలో అనుమతి ఇవ్వకపోవడంతో పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు నడిచి బ్రిడ్జిని దాటాల్సిన పరిస్థితి నెలకొంది.ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు పుస్తకాల సంచులతో బ్రిడ్జిపై నడుస్తూ పాఠశాలలకు చేరుకుంటుండగా, మరోవైపు ప్రయాణికులు కూడా వాహనాలను దూరంలో నిలిపి నడిచి వెళ్లాల్సి వస్తోంది. దీంతో సమయం వృథా కావడంతో పాటు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.స్థానికులు పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా, పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో బ్రిడ్జి మరమ్మతులు పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు, విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## అయోధ్య కుంభకోణంపై సిబిఐ విచారణ జరపాలి

### కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్

**నెల్లూరు, జులై 13, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

అయోధ్య రామ మందిర నిర్మాణానికి దేశవ్యాప్తంగా ప్రజల నుంచి కొన్ని వేల కోట్ల రూపాయల నిధులు వసూలు చేశారని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా మోహన్ తెలిపారు. అయోధ్యలో జరిగిన వేల కోట్ల రూపాయల దుర్వినియోగంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సిబిఐ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం ఆయన నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టీటీడీలో చిన్న పొరపాటు జరిగితే దానిపై సిబిఐ విచారణకు ఆదేశించారని, దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అయోధ్య రామ మందిర నిర్మాణంలో నిధుల దుర్వినియోగంపై విచారణ జరపరా అని ప్రశ్నించారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో జయలలితకు ఒక న్యాయం? జగన్ కి మరొక న్యాయమా? అని ప్రశ్నించారు. 11 కేసుల్లో, 16 సంవత్సరాలుగా న్యాయస్థానాలు జగన్ కి వెసులుబాటు కల్పించడంపై న్యాయ వ్యవస్థ పై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతున్నదని అన్నారు. ఏపీలో చంద్రబాబు పరిస్థితి ప్రజల్లో బాగాలేదని, కూటమి ప్రభుత్వ పాలనపై తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. దళిత క్రైస్తవులు కాంగ్రెస్ పార్టీని కాదని ప్రాంతీయ పార్టీల వైపు వెళ్లి కష్టాల్లో పడ్డారన్నారు. దళిత క్రైస్తవులు కాంగ్రెస్ పార్టీలోకి రావాలని, వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు, తాము అధికారంలోకి వస్తే రాజ్యాంగ సవరణ చేసి దళిత క్రైస్తవులకు ఎస్టీ హోదా కల్పిస్తామన్నారు. ముత్తుకూరులో కాలుష్యం వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. పరిశ్రమల కాలుష్యం వలన ముత్తుకూరులో పర్యావరణం దెబ్బతింటుందన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు చందన మూడి శివ, అంకయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల పునరుద్ధరణ పనులను ప్రారంభించిన చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

రాజమహేంద్రవరం: మూడు జిల్లాల పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు రాజమహేంద్రవరం చేరుకున్నారు. ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల పునరుద్ధరణ పనులను చంద్రబాబు ప్రారంభించారు. పునరుద్ధరణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. 2014-19 మధ్య కాలంలో ధవళేశ్వరం బ్యారేజీకి 58 కొత్త గేట్లను అప్పటి తెదేపా ప్రభుత్వం అమర్చింది. ఇప్పుడు సీడబ్ల్యూసీ సూచనల మేరకు మిగిలిన 117 గేట్లకు కొత్త గేట్లను అమర్చే పనులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించి ఇరిగేషన్ అధికారులతో సీఎం మాట్లాడారు. వచ్చే ఏడాది జూన్ నెల నాటికి కొత్త గేట్ల బిగింపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరి పుష్కరాల నాటికి సిద్ధం చేస్తామని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. "2014లో రూ.32 కోట్లతో 64 గేట్ల మరమ్మతులు చేశాం. తర్వాత వచ్చిన ప్రభుత్వం గేట్లు మార్చడం కాదు కదా.. కొట్టుకుపోయినా పట్టించుకోలేదు. పోలవరాన్ని ఏపీ జీవనాడిగా భావించి.. 72 శాతం పనులు పూర్తి చేశాం. అప్పుడు మా ప్రభుత్వం కొనసాగి ఉంటే.. 2021కే పోలవరం పూర్తయ్యేది. పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు గోదావరి జలాలు తీసుకెళ్లాం. గోదావరి పుష్కరాలు అత్యంత వైభవంగా నిర్వహించే బాధ్యత మాది" అని పేర్కొన్నారు."డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భుజానికి శస్త్రచికిత్స జరిగింది. ముంబయి వెళ్లి పవన్‌ను పరామర్శించా. ఆరోగ్యం కుదుటపడ్డాకే విధుల్లోకి రావాలని చెప్పాను" అని సీఎం అన్నారు.

## భోగాపురం ఎయిర్‌పోర్టుకు కేంద్ర హోంశాఖ కీలక గుర్తింపు



విశాఖపట్నం: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి కేంద్ర హోంశాఖ కీలక గుర్తింపు ఇచ్చింది. 'ఇమిగ్రేషన్, విదేశీయుల చట్టం-2025' పరిధిలోకి ఈ ఎయిర్‌పోర్టును చేర్చింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం అధికారిక గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో కేటగిరీ-1 విమానాశ్రయాల జాబితాలో భోగాపురం 39వ స్థానంలోకి చేరింది. కేంద్ర హోంశాఖ నిర్ణయంతో ఈ ఎయిర్‌పోర్టు నుంచి అంతర్జాతీయ విమానాల రాకపోకలకు మార్గం సుగమం కానుంది. ఈ నోటిఫికేషన్‌తో ఇమిగ్రేషన్ చెక్‌పోస్ట్‌గా భోగాపురం ఎయిర్‌పోర్టు గుర్తింపు పొందింది. కేంద్రహోంశాఖ అదనపు కార్యదర్శి నితేశ్‌కుమార్ వ్యాస్ పేరిట ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## తిరుమల సంప్రదాయాలపై అవగాహన లేకుండా కర్ణాటక సీఎం వ్యాఖ్యలు: భానుప్రకాశ్‌రెడ్డి



తిరుపతి: తిరుమలలో జరిగే నిత్యహారతుల్లో కర్ణాటక మంత్రులు, ఎమ్మెల్యేలకు పాల్గొనే అవకాశం కల్పిస్తామంటూ ఆ రాష్ట్ర సీఎం డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలపై తితిదే బోర్డు సభ్యుడు, భాజపా నేత భానుప్రకాశ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల సంప్రదాయాలపై అవగాహన లేకుండా డీకే వ్యాఖ్యలు చేశారన్నారు. శ్రీవారి సన్నిధిని రాజకీయ క్షేత్రంగా మార్చొద్దన్నారు. తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో భానుప్రకాశ్‌రెడ్డి మాట్లాడారు.

కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తల మెప్పు కోసం తిరుమల సంప్రదాయాలను కించపరిచేలా డీకే శివకుమార్ ఇలాంటి ప్రకటనలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. తిరుమల శ్రీవారి తొలి హారతి కర్ణాటక రాష్ట్ర ప్రతినిధి తీసుకోవడం ఆనవాయితీ అని.. మైసూరు మహారాజుపై గౌరవంతో ఈ సంప్రదాయం వచ్చిందని చెప్పారు. రాజకీయ నాయకుల కోసం ఇది పెట్టలేదన్నారు. డీకే వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని భానుప్రకాశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. తితిదే బోర్డు సమావేశంలో దీనిపై చర్చిస్తామని చెప్పారు. ఇలాంటి వాటికి అంగీకరించే ప్రసక్తే లేదన్నారు.

## రష్యా నుంచి భారత్‌కు రికార్డు చమురు దిగుమతులు

మొదటిపేజీ తరువాయి

రష్యా నుంచి ఇంధనాన్ని కొనుగోలు చేయడంలో చైనా (7.3 బి.యూరోలు) అగ్రస్థానంలో ఉండగా, భారత్ (5.5 బిలియన్ యూరోలు) రెండో అతిపెద్ద కొనుగోలుదారుగా నిలిచింది. దేశంలో ప్రధాన రిఫైనరీలకు రష్యా నుంచి సరఫరా కూడా గణనీయంగా పెరిగింది. రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీకి రష్యా చమురు సరఫరా ఏకంగా 150% అధికమైంది. ఈ రిఫైనరీ మొత్తం అవసరాల్లో 27% రష్యా నుంచే వస్తోంది. ఐఓసీ పారాదీప్ రిఫైనరీకి కూడా సరఫరా 126% పెరిగింది. బీపీసీఎల్ కొచ్చి రిఫైనరీ దిగుమతులు 83%, నయారా ఎనర్జీ వాడినార్ రిఫైనరీ దిగుమతులు 45% వృద్ధి చెందాయి. తగ్గిన ఆదాయం: అంతర్జాతీయ ముడిచమురు ధరలు తగ్గడంతో జూన్‌లో రష్యా చమురు ఎగుమతుల ఆదాయం మేతో పోలిస్తే 8% తగ్గి రోజుకు 348 మిలియన్ యూరోలుగా నమోదైంది. ధరలు తగ్గడం వల్ల భారత్, చైనా వంటి దేశాలు భారీగా కొనుగోళ్లు చేపట్టాయి. దీంతో రష్యా చమురు ఎగుమతుల పరిమాణం మాత్రం జూన్‌లో 14% వృద్ధి చెందింది. రష్యా శిలాజ ఇంధన ఎగుమతి ఆదాయం 1 శాతం తగ్గి రోజుకు 734 మిలియన్ యూరోలకు పరిమితమైందని నివేదిక తెలిపింది. మరోవైపు రష్యాపై ఆంక్షలు విధించిన అమెరికా, ఐరోపా దేశాలకు రష్యా చమురును శుద్ధి చేసి పెట్రోలియం ఉత్పత్తులుగా మార్చడంలో భారత్ కీలక పాత్ర పోషిస్తోంది.

## ఇరాన్ హిట్‌లిస్ట్‌లో.. ట్రంప్, నెతన్యాహు, మెలోనీ

మొదటిపేజీ తరువాయి

13 మంది విదేశీ నేతల పేర్లతో ఉన్న రివేంజ్ లిస్ట్‌ను ప్రచురించడం గమనార్హం. ఆ జాబితాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ సహా పలువురు ఐరోపా నేతల పేర్లు ఉన్నాయి.ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో నాటి సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తన తండ్రి మరణానికి ప్రతీకారం తీర్చుకుంటానని మొజ్తాబా ఖమేనీ ప్రతిజ్ఞ చేశారు. బాధ్యులైన వారు పర్యవసానాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇది తమ దేశవ్యాప్తంగా ఉన్న డిమాండ్ అని.. దానిని కచ్చితంగా నెరవేరుస్తానని అన్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ప్రతీకార జాబితా బయటకు రావడం చర్చనీయాంశమైంది.

ఇదిలా ఉండగా.. ఇరాన్ వ్యాప్తంగా పదుల సంఖ్యలో లక్ష్యాలపై తాము దాడి చేశామని, వాటిలో క్షిపణి, డ్రోన్ ప్రయోగ కేంద్రాలు, మందుగుండు సామగ్రి డంప్‌లు, కమ్యూనికేషన్ సాధనాలు, చిన్న బోట్ల వంటివి ఉన్నాయని అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. అనంతరం గల్ఫ్‌లోని పలు దేశాల్లో సైరన్లు వినిపించాయి. బహ్రెయిన్, కువైట్, ఖతార్, జోర్డాన్, ఒమన్‌లోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తాజాగా ఇరాన్ ప్రకటించింది. బహ్రెయిన్‌లోని అమెరికా డ్రోన్ ఫ్లీట్, రెండు క్షిపణి లాంచర్లు, క్షిపణులను నిల్వ చేసిన గిడ్డంగులను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. అగ్రరాజ్యం చేస్తోన్న దాడులతో పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పేందుకు ఇంతకాలంగా జరిగిన దౌత్యచర్చలు నిరుపయోగంగా మారాయని టెహ్రాన్ దుయ్యబట్టింది. అమెరికా వల్లే హార్మూజ్ జలసంధిలో అంతర్జాతీయ నౌకాయానానికి అంతరాయం ఏర్పడిందని ఆరోపించింది.

## తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనను నిరాకరించిన సుప్రీంకోర్టు

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: పోలవరం, గోదావరి నీటి వినియోగం, బనకచర్ల అనుసంధానం అంశాలపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణ వేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఏపీ ప్రభుత్వానికి నోటీసులు ఇవ్వాలని, ఇంజక్షన్ ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషన్‌లో కోరింది. తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనను సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రధాన పిటిషన్‌లో లోపాలు ఉన్నాయని ధర్మాసనం పేర్కొంది. లోపాలు సరిదిద్దే వరకు విచారణ చేపట్టడం కుదరదని స్పష్టం చేసింది. 15 మంది ప్రతివాదులు ఉన్నారని తెలంగాణ ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. లోపాలు సరిదిద్దాక విచారణలో మిగతా అంశాలు పరిశీలిస్తామని కోర్టు పేర్కొంది. పిటిషన్‌పై విచారణ జరపకుండా నోటీసులివ్వలేమని తెలిపింది.

## అమెరికా వాణిజ్య ఒప్పందం.. ఆ వార్తలు అవాస్తవం: గోయల్

మొదటిపేజీ తరువాయి



"ఈ వార్తలు అవాస్తవం. గత జూన్ నెలలో అమెరికా వాణిజ్య ప్రతినిధి జెమీసన్ గ్రీర్ దిల్లీ పర్యటనకు వచ్చిన సమయంలో అద్భుతమైన చర్చలు జరిగాయి. ఇరు పక్షాలకు లబ్ధి చేకూరేలా, ఇరు దేశాల్లోని వ్యాపారులు, రైతులు, కార్మికులు, వినియోగదారులకు ప్రయోజనాలు చేకూరేలా ఇరు వర్గాలు తమ నిబద్ధతను పునరుద్ఘాటించాయి. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు మా బృందాలు పూర్తి స్థాయిలో పని చేస్తున్నాయి" అని మంత్రి ఎక్స్‌లో పేర్కొన్నారు.

# సి ఎం ను విమర్శించే స్థాయి అందె సుభాష్ కు లేదు చిల్లర మాటలు మానుకో తస్మాత్ జాగ్రత్త

- అధికారంలో లేమని బిఆర్ఎస్ పార్టీ వాళ్లే మతిభ్రమించి మాట్లాడుతున్నారు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూడిది రాజేందర్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 13**



గౌరవము అనేది ఇచ్చి పుచ్చుకుంటే వచ్చేదని సి ఎం రెవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి సర్పంచు అందె సుభాష్ కు లేదని చిల్లర మాటలు మానుకో తస్మాత్ జాగ్రత్త అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూడిది రాజేందర్ అన్నారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడిది రాజేందర్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య లు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులెవ్వరు బాధపడడం లేదని కేవలంఅధికారంలో లేమని జీర్ణించుకోలేక బిఆర్ఎస్ పార్టీ వాళ్లే మతిభ్రమించి మాట్లాడుతున్నా రన్నారు, సీఎం రేవంత్ రెడ్డి పైన సర్పంచ్ సుభాష్ మాట్లాడిన తీరు చూస్తే అభ్యంతరకరంగా ఉందన్నారు, గతంలో బిఆర్ఎస్ పరిపాలన ప్రస్తుత కాంగ్రెస్ పరిపాలన తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు మిడ్ మానేర్ నుండి మల్కపేట రిజర్వాయర్ సింగసముద్రం ఎగువ మానేరు కు వచ్చే 9 వ ప్యాకేజీ పనుల గురించి మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే కేటీఆర్ ఎందుకు పట్టించుకోలేదు అని వారు ప్రశ్నించారు కేటీఆర్ బావ హరీష్ రావు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లు మల్లన్న సాగర్ గజ్వేలు తన ఫామ్ హౌస్ వరకు మిడ్ మానేరు నుండి నీళ్లు తీసుకుపోతే సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం ఎమ్మెల్యే కేటీఆర్ మనకెందుకు నీళ్లు తీసుకరాలేదని వారు ప్రశ్నిస్తూ అ సోయి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఎందుకు లేదని అన్నారు, ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలు మల్కపేట రిజర్వాయర్ నుండి నీళ్లు తిమ్మాపూర్ వరకు విడుదల చేయించి ఎండిపోయే పంటలను ఎండిపోకుండా కాపాడి రైతులను నష్టపోకుండా చుశామని వారు గుర్తు చేశారు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వ హ్యాంలో 25 వేల చొప్పున నాలుగు దపాలు రుణమాఫీ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు రైతు భరోసా కింద బిఆర్ఎస్ 5000 రూపాయలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరువేల రూపాయలు ఇస్తున్నామన్నారు, అకాల వర్షం వడగళ్ల వానల వల్ల పంటలు నష్టపోతే ఐదు నుంచి పదివేల రూపాయల వరకు నష్టపరిహారం రైతులకు ఇచ్చామన్నారు, బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో 25 క్వింటాళ్ల వడ్లు అమ్ముకున్న రైతులకు 19 20 కింటల్ల వరకే కోతలు పెట్టి రైతులకు డబ్బులు ఇస్తే రేవంత్ రెడ్డి సర్కార్ కిలో కటింగ్ లేకుండా రైతుల వరి ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు రైతులకు మీరేం చేశారు మేమేం చేసాం అనేది తెలుసునన్నారు మహిళలకు మీరేం చేశారు మేమేం చేశామో తెలుసునని రేవంత్ రెడ్డి సర్కార్ పావుల వడ్డీ రుణాలు మహిళలకు మొత్తం ఇప్పటివరకు చెల్లించడం జరిగిందన్నారు, మీరిచ్చిన బతుకమ్మ చీరలు ఎట్లున్నాయి మేమిచ్చిన బతుకమ్మ చీరలు ఎట్లున్నాయో మహిళలే చెబుతారని మాట్లాడే ముందు మేము ఏం చేస్తున్నాం మీరేం చేస్తున్నారో ఆలోచించి మాట్లాడాలని ప్రజల గమనిస్తున్నారని వారు అన్నారు, అదే విధంగా విద్యార్థులు అరబూస పడుతున్నారని మాట్లాడడం సరికాదని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రొద్దున విద్యార్థులకు అల్పాహారం మధ్యాహ్నం భోజనం సాయంత్రం స్నాక్స్ రాత్రి డిన్నర్ ఇస్తుందని విద్యార్థులకు మీరిచ్చింది బాగుందా మేము ఇచ్చింది బాగుందా అనేది విద్యార్థులే చెప్తారన్నారు, కాంగ్రెస్ సర్కార్ విద్యతో పాటు నిరుద్యోగులకు 70 వేల ఉద్యోగాలు ఇచ్చి ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ దే నని అన్నారు, షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి తో పాటు ఆరోగ్యశ్రీని పదివేల రూపాయలకు పెంచి ఇస్తున్నామని అదేవిధంగా మెరుగైన వైద్యం కోసం సి ఎం రిలీఫ్ ఫండ్ తో పాటు అవసరమైన వారికి ఎల్ ఓ సి లు ఇప్పిస్తూ విద్య వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు కేంద్ర ప్రభుత్వం నీటిపారుదలశాఖ నిపుణుల ఆదేశాల మేరకు కాళేశ్వరం సుద్దిల్లా మెడిగడ్డ ప్రాజెక్టులను ప్రభుత్వం గోదావరి జలాలతో నింపలేకపోతున్నామన్నారు, బి ఆర్ ఎస్ నాయకులు తందానా అని అంటే తందానా అని అనడానికి రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధంగా లేదన్నారు, నీటిపాదుల శాఖ నిపుణుల ఆదేశాలను ఖాతరు చేస్తామన్నారు, బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదు ఆ పార్టీకి పుట్టగతులు లేవని వారు మండిపడ్డారు, బిఆర్ఎస్ ప్రభుత్వము పెట్టిన కేసుల విషయంలో ఇంకా మేము కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నామన్నారు,

సమావేశంలో మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ , ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి, సర్పంచ్ కల్లూరు బాపురెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి బండారి బాల్రెడ్డి ఎడ్ల రాజకుమార్ గుర్రాల రాజిరెడ్డి మండే శ్రీనివాస్ యాదవ్ తిరుపతిరెడ్డి ఇమామ్ బాయి బాలచందర్ యాదవ్ రమేష్ గౌడ్ గంట బుచ్చా గౌడు లచ్చన్న తదితరులు పాల్గొన్నారు

# ఎస్. ఐ. ఆర్.(2026) ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజ్ వేగవంతం చేయాలి,





- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 13, 2026:** మంచిర్యాల జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ప్రజలకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసీల్దార్ మల్లికార్జున్ తో కలిసి డిజిటలైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో ఈ నెల 24వ తేదీ లోగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేసే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులకు సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల సేకరణలో బూత్ స్థాయి ఏజెంట్లు అధికారులకు సహకరించాలని తెలిపారు. నింపిన ఫారాలలోని వివరాలను బూత్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు బి.ఎల్.ఓ. యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని, అర్హత గల ఓటర్లు స్వయంగా ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చేపట్టాలని తెలిపారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలని, భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. మండలంలోని సోమనపల్లిలో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. చెన్నూర్ పట్టణంలో నిర్మిస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతిగృహం నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు నిరంతరంగా త్రాగునీటిని అందించేందుకు అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శత వసంతాల మహాశైవాక్షయోగంలో రుద్రేశ్వరునికి పోటెత్తిన భక్తజనం

- ఆరుద్ర--సోమవారం విశేష పూజలు
- సుమారు 10 వేల మంది భక్తుల దర్శనం

**హనుమకొండ, జూలై 13(జనసముద్రం)**





ఆరుద్ర నక్షత్రం, సోమవారం, శత వసంతాలకు ఒకసారి వచ్చే మహా శైవాక్షయోగం ఒకే రోజు కలిసిరావడంతో హనుమకొండలోని చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయం భక్తులతో కిక్కిరిసింది.తెల్లవారుజామున 5 గంటల నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.మధ్యాహ్నం 2 గంటల వరకు సుమారు 10 వేల మంది భక్తులు దర్శనం చేసుకోగా, వెయ్యి మంది భక్తులు రుద్రాభిషేకం నిర్వహించారు.ఉదయం ఉత్తిష్ఠ గణపతి ఆరాధనతో ప్రారంభమైన వైదిక కార్యక్రమాల్లో రుద్రేశ్వర స్వామివారికి పాశుపత ఏకాదశ రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు.లోకకల్యాణం, సర్వగ్రహ దోష నివారణ, అపమృత్యు దోషాల నివారణ, ప్రజల సుఖశాంతి కోసం వేద పండితులు నమక-చమకాలతో రుద్రాధ్యాయం పారాయణం చేస్తూ అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు భక్తులకు శివతత్వాన్ని వివరించారు.పరమేశ్వరుడు శివలింగంలో శాశ్వతంగా నివసిస్తాడనే విశ్వాసంతో లింగార్చన అత్యంత పుణ్యప్రదమని, బాహ్య లింగార్చనతో పాటు మానసిక లింగార్చన కూడా సమానమైన ఫలితాన్ని ఇస్తుందని తెలిపారు. వేదాల్లో శతరుద్రీయం, మంత్రాల్లో శివ పంచాక్షరి అత్యంత శ్రేష్ఠమైనవిగా పేర్కొన్నారు.

మధ్యాహ్నం అనంతరం స్వామివారికి ఆచమనం సమర్పించి కిరీటం, ఛత్రం, చామరాలు, ఆభరణాలు, తాంబూలం, ప్రణవ పంచాక్షరి మంత్రాలతో విశేష సేవలు నిర్వహించారు. శివుడికి నిరంతర అభిషేకం చేయడం వెనుక ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని వివరిస్తూ, శివలింగంపై బొట్టు బొట్టుగా జలధార కొనసాగించే సంప్రదాయం శివతత్వానికి ప్రతీక అని అర్చకులు వివరించారు.వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు రుద్రేశ్వర స్వామిని ప్రార్థించారు.వైదిక కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, ప్రణవ్, మణికంఠ శర్మ అవధాని ఆధ్వర్యంలో నిర్వహించగా, ఆలయ కార్యనిర్వాహణ అధికారి డి. అనిల్ కుమార్, ఆలయ సిబ్బంది మధుకర్, రామకృష్ణ, రజిత భక్తులకు సేవలు అందించారు.ఈ విశేష పూజల్లో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కుటుంబ సభ్యులు, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు, హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ తదితర ప్రముఖులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి





- అధికారుల్ని ఆదేశించిన జిల్లా కలెక్టర్ హైమావతి

**జన సముద్రం న్యూస్ సిద్దిపేట జూలై 13: (కోహెడ ప్రసాదరావు)**

జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. సోమవారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా ప్రగతి, వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలుపై కలెక్టర్ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలు, హాస్టళ్ల పరిసరాల్లో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, వారానికి కనీసం ఒకసారి ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు. శానిటేషన్ డ్రైవ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, స్పెషల్ ఆఫీసర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

విద్యార్థులకు హాస్టళ్లు, పాఠశాలల్లో నాణ్యమైన భోజనాన్ని అందించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. వనమహోత్సవం కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలను ప్రతి శాఖ తప్పనిసరిగా పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. గతంలో ఉద్యోగులతో కలిసి మొక్కలు నాటిన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొంటూ, ఈ ఏడాది కూడా ప్రతి ఉద్యోగి ఒక మొక్కను నాటేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. అలాగే విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసి విద్యార్థుల్లో ప్రకృతి, పోషకాహారంపై అవగాహన పెంపొందించాలని సూచించారు.అర్హులైన ప్రతి విద్యార్థికి ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ అందేలా ప్రత్యేక నమోదు కార్యక్రమం (స్పెషల్ డ్రైవ్) నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులకు యూనిఫాంలు సకాలంలో అందేలా సంబంధిత శాఖల అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భవ్యతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

# సమగ్ర ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల జిల్లా స్థాయి శిక్షణను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి మంచిర్యాల, జూలై 13, 2026:**





ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలంటే ఉపాధ్యాయులు నిరంతరం తమ బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ విద్యార్థి కేంద్రిత బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఓల్డ్ మంచిర్యాలలో నిర్వహిస్తున్న మూడు రోజుల సమగ్ర ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని బెల్లంపల్లి మండల విద్యాధికారి (ఎంఈఓ), ప్రాజెక్టు కోఆర్డినేటర్లతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొంటున్న ఉపాధ్యాయులతో ముఖాముఖి మాట్లాడుతూ శిక్షణలో బోధిస్తున్న అంశాలు, అభ్యాస బోధన విధానాలు, తరగతి గదిలో వాటి అమలు, విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదలకు చేపట్టాల్సిన చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం, నైపుణ్యాలను పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలతో పాటు విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకతను పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు.అనంతరం శిక్షణ నిర్వహణ, హాజరు, శిక్షణా సామగ్రి, తరగతి నిర్వహణను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. శిక్షణ కార్యక్రమాలు లక్ష్యోద్దేశ్యాలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించబడేలా చర్యలు తీసుకోవాలని, శిక్షణ అనంతరం బోధనా విధానాల అమలును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల విద్యాధికారి (ఎంఈఓ), ప్రాజెక్టు కోఆర్డినేటర్లు, మాస్టర్ ట్రైనర్లు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాణిగంజ్ డిపో నందు కార్గో పార్సిల్ సర్వీస్



**జనసముద్రం సికింద్రాబాద్ 13 న్యూస్**

50% శాతానికి వసూలు వేలం వేయబడును

రాణిగంజ్ డిపో నందు కార్గో పార్సిల్ సర్వీస్ లో అన్ క్లైమ్ పార్సిల్ వాటి గడువు అప్ టు డేట్ 01.01.2026 నుండి 31.05.2026 తీసుకెళ్లని పార్సలను వేలం పాట ద్వారా వేలం వేయాలని రాణిగంజ్ డిపో మేనేజర్ రవీందర్ గారు ఒక ప్రకటనలో తెలియజేయడం అయినది తేదీ 15-07-2026 బుధవారం నాడు మధ్యాహ్నం 14:00 నుండి సాయంత్రం17:00 రాణిగంజ్ డిపో ఆవరణలో వేలంపాట నిర్వహించడం జరుగుతుంది వేలంపాటలో వస్తువుల వివరాలు ఎలక్ట్రికల్, జర్నల్, ఆటోమొబైల్, మొదలగు వస్తువులు ఉన్నట్లు పేర్కొన్నారు కనుక ఆసక్తి ఉన్నవారు ఈ వేలంపాటలో పాల్గొని కోరడం జరిగినది

డిపో మేనేజర్.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలి,





- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 13, 2026:**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూరు మండలం తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన బోయిని శ్రీనివాస్ తాను ఏజెన్సీ ప్రాంతంలో నివాసం ఉంటున్నానని, ఇంటి నెంబర్ మార్పు కొరకు అనుసరించవలసిన విధానాన్ని తెలుపాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన చీకటి కిషోర్ కుమార్ గౌడ్ గ్రామంలో గ్రామపంచాయతీ మురుగు కాలువపై నిర్మించిన అక్రమ కట్టడాన్ని తొలగించడంపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూర్ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన నిట్టూరి మధుకర్ తన తాతకు చెందిన ఆస్తిని తనకు తెలియకుండా పట్టా మార్పిడికి ప్రయత్నాలు చేస్తున్నారని, నిలుపుదల చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం చిర్రకుంట గ్రామ రైతులు తమ పొలాలకు వెళ్లే ప్రభుత్వ దారిని కబ్జా నుండి కాపాడి పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 52 దరఖాస్తులు వచ్చాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అనంతరం గత వరద పరిస్థితులలో జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో వరద నీటికి కొట్టుకుపోయి మృతి చెందిన గొర్రెలకు సంబంధించి గొర్రెల యజమాని పొనవేని రాజబాబు కు 1 లక్ష 25 వేల రూపాయల నష్టపరిహారం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలి,

**• మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 13, 2026:**





నులి పురుగులను నిర్మూలించి పిల్లల ఆరోగ్యం మెరుగుపరిచేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆశ్రమ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నరేందర్ అధికారులతో కలిసి హాజరై విద్యార్థులతో ఆల్బెండజోల్ మాత్రలను తినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ నులిపురుగులను నిర్మూలించి పిల్లల ఆరోగ్యం కొరకు అందరూ కృషి చేయాలని తెలిపారు. పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ మాత్రలను తినిపించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలలో పిల్లలందరికీ మాత్రలు అందించడం జరుగుతుందని, వైద్య ఆరోగ్య, విద్య, సంక్షేమ శాఖలు, మున్సిపల్, గ్రామపంచాయతీ ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. నులి పురుగుల నిర్మూలనతో రక్తహీనత తగ్గి పిల్లల పోషణ మెరుగుపడుతుందని, మానసిక, శారీరక అభివృద్ధి జరిగి అభ్యాసన సామర్థ్యం, పాఠశాలలో హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు. పిల్లలందరికీ మాత్రలు తినిపించాలని, 1-3 వయసు గల పిల్లలకు సగం మాత్ర చూర్ణం చేసి నీటితో ఇవ్వాలని, 3 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఒక మాత్రను చప్పరించి తీసుకోమని చెప్పాలని, పరిశుభ్రమైన నీటిని త్రాగించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులను శుభ్రపరుచుకోవాలని తెలిపారు. పాదరక్షలు లేకుండా ఆటలు ఆడడం, బహిరంగ మలవిసర్జన, మురికి చేతులు కారణంగా నులిపురుగుల అభివృద్ధి జరిగి రక్తహీనత, ఆకలి లేకపోవడం ఇతర వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది పిల్లలందరికీ మాత్రలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సమీకృత శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 13 నుండి 15వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 9:15 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది వేయడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ఎప్పటికప్పుడు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఆధునిక బోధనా పద్ధతులను అనుసరించాలని తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థిగా ఉంటూ తన విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, తరగతి గదిలో విద్యార్థులలో సృజనాత్మక ఆలోచనలను పెంపొందించే విధంగా బోధన సాగించాలని సూచించారు. విద్యార్థులకు వినూత్న విధానాలతో విద్య పట్ల ఆసక్తి కనబరిచేలా బోధించి ప్రోత్సహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చీటి రత్న మాలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కేటీఆర్





**•మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు రామారావులను పరామర్శించిన కేటీఆర్**

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూలై 13**

ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్ గ్రామానికి కి చెందిన ఎల్లారెడ్డిపేట మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు చీటీ రామారావుల మాతృమూర్తి చీటీ రత్నమాలమ్మ ద్వాదశ దినకర్మ సోమవారం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కేటీ రామారావు పాల్గొని మొదట ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు చీటీ రామారావులను అలింగణం చేసుకొని పరామర్శించారు,

అనంతరం వారి కుటుంబ సభ్యులను తో కాసేపు ముచ్చటించారు,

అనంతరం ద్వాదశదినకర్మ సందర్భంగా ఏర్పాటుచేసిన బోజన కార్యక్రమం లో పాల్గొన్నారు,

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మాజీ జెడ్పి చైర్మన్ తూల ఉమా మాజీ జెడ్పిటిసి సభ్యులు జనగామ శరత్ రావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చీటి ఉమేష్ రావు, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మ బాలచందర్ రెడ్డి, బండారి బాల్రెడ్డి కాసు శ్రీనివాస్ రాజు, చామంతుల అనిల్ కుమార్ చెట్కూరి తిరుపతి గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుడిది రాజేందర్ మాజీ మండల్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి సర్పంచుల పోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ , వంగ గిరిధర్ రెడ్డి సర్పంచులు అందె సుభాష్ బాపురెడ్డి శరవిందు తదితరులు పాల్గొన్నారు

# అయోధ్య రామాలయంలో జరిగిన అవినీతి ఆరోపణలపై - భద్రాద్రి రామయ్య సన్నిధిలో హనుమంతుని మౌనదీక్ష.

**జన సముద్రం న్యూస్ జూలై 13 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**





అయోధ్య రామాలయంలో అవినీతి జరిగిందని వస్తున్న ఆరోపణలపై
సి.బి.ఐ విచారణ జరిపించాలని
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ విహనుమంతురావు
స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీమతి తోట దేవి ప్రసన్న గారు మౌన దీక్షలు పాల్గొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం సమీపంలో జరిగిన ఈ దీక్షలో కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన అయోధ్య శ్రీరామ మందిరంలో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినీతి అంశంపై నిరసన వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గౌరవ శ్రీ వి. హనుమంతరావు గారు మౌనదీక్ష చేపట్టారు.ఈ మౌనదీక్షకు సంఘీభావం తెలుపుతూ భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవి ప్రసన్న, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.అయోధ్యశ్రీరామ మందిర నిర్మాణం వంటి పవిత్ర కార్యక్రమంలో "అయోధ్య శ్రీరామ మందిరంలో జరుగుతున్న అవకతవకలు - ఆరోపణలు పై భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే ఏ అవకతవకలైనా వెలుగులోకి తీసుకువచ్చి విధంగా జదీ× ఎంక్వైరీ చేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సలహాదారులు గౌ,, శ్రీ వి. హనుమంతురావు గారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ , ఉపసర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి దైవభక్తిలో భాగస్వాములు కావలి

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



ఆమనగల్ మండల కేంద్రంలోని రామ్ నంతల గ్రామపంచాయతీలో అయ్యా సాగర పుణ్యక్షేత్రంలో శివాలయం లో సోమవారం కడ్తాల్ మాజీ జెడ్పిటిసి ఒ రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఒ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్. రామ్ నంతల సర్పంచ్ శీను నాయక్.దంపతులు శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి రుద్రాభిషేకం చేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివపార్వతుల రుద్రాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది రుద్రాభిషేక మహోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొని, అత్యంత భక్తిశ్రద్ధలతో మహోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేయడం జరిగిందని,అయ్యా సాగర్ క్షేత్రంలో శివాలయంలో జరిగే ప్రత్యేక పూజలకు ముఖ్య అతిథులుగా ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఆలయం భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతుందని, శివపార్వతుల రుద్రాభిషేకంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి స్వామివారి అనుగ్రహం ఉంటుందని ప్రతి ఒక్కరూ దైవ భక్తి సేవాగుణం కలిగి ఉండాలని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 13, 2026:**





విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం కొలాంగూడ (పి) గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల భవన నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో 38 లక్షల 15 వేల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో పాఠశాల భవన నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ సదుపాయాలు కల్పించడంతో పాటు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో అదనపు గదులు, భోజనశాల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని, 200 కోట్ల రూపాయలతో నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగుపాము కాటు ఒకరు మృతి

**జన సముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, జూలై 13, జిల్లా**



చిన్న శంకరంపేట మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన నాగరాజు లావణ్య దంపతులకు (1)సంవత్సరం ఉన్న కొడుకు, (3)తరగతి చదువుతున్న కూతురు (8) హారిక ఉన్నారు. రోజు మాదిరిగానే రాత్రి భోజనం చేసి నిద్రపోయారు. అ సమయంలో నిద్రపోతున్న తల్లి, కూతురుకు పాము కాటేసింది. అయితే పాము తల్లి లావణ్య కు మాత్రమే కాటు వేసిందనుకొని, కూతురు హారికకు కాటు వేసిందన్న విషయం కుటుంబ సభ్యులు గమనించలేరు. వెంటనే లావణ్యను హుటాహుటిన నార్సింగ్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఉదయం హారిక తీవ్ర అవస్థకు గురి కావడంతో గమనించిన కుటుంబ సభ్యులు చిన్న శంకరంపేట లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా హారికను పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ప్రస్తుతం లావణ్య పరిస్థితి విషమంగా ఉంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శంకరంపేట ఎస్సై శివానందం కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బీజేపీ శ్రేణులకు అండగా ఉంటా.. ఎంపీ వైఖరితోనే రాజీనామా డాక్టర్ రఘు



**•డాక్టర్ రఘు బాటలోనే చర్లపల్లి మీన సుఖేందర్ గౌడ్**

**•ఎంపీ అరవింద్ బీజేపీలో ఉన్న కాంగ్రెస్ గుణాలు కలిగిన వ్యక్తి**

**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జూలై 13:**

మెట్ పల్లి పట్టణ బీజేపీలో అసంతృప్తి జ్వాలలు ముదిరాయి. గత శుక్రవారం పార్టీకి రాజీనామా చేసిన ముఖ్య నేత డాక్టర్ రఘు సోమవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించగా, ఆయన బాటలోనే 18వ వార్డు కౌన్సిలర్ చర్లపల్లి మీన సుఖేందర్ గౌడ్ కూడా ఈరోజు (సోమవారం) పార్టీకి తమ రాజీనామాను సమర్పించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ, తాను భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసినప్పటికీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. పార్టీ మారినంత మాత్రాన కార్యకర్తలకు దూరం కాలేదని, బీజేపీ కార్యకర్తలకు ఏ అవసరం వచ్చినా, ఎలాంటి కష్టం వచ్చినా నిర్భయంగా తన వద్దకు రావచ్చని, ఎప్పటిలాగే అందరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

**స్వలాభం కోసమే కార్యకర్తల వాడుక..**

ఎంపీ ధర్మపురి అరవింద్ వైఖరిపై డాక్టర్ రఘు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ కేవలం తన సొంత స్వలాభం కోసమే పార్టీని, రాత్రింబవళ్లు కష్టపడే కార్యకర్తలను వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తల శ్రమను నాయకులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం సరికాదన్నారు.

**కౌన్సిలర్ మీన సుఖేందర్ గౌడ్ విమర్శలు**

రాజీనామా అనంతరం కౌన్సిలర్ చర్లపల్లి మీన సుఖేందర్ గౌడ్ మాట్లాడుతూ ఎంపీ అరవింద్ తీరుపై నిప్పులు చెరిగారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఎంపీ అరవింద్ మెట్ పల్లి మీదుగానే కోరుట్ల, జగిత్యాల, రాయికల్ ప్రాంతాలకు వెళ్లారు తప్ప, ఒక్కరోజు కూడా మెట్ పల్లి పట్టణంలో ప్రచారానికి రాలేదని మండిపడ్డారు. స్థానిక మున్సిపాలిటీని, ఇక్కడి నాయకులను ఆయన పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఎంపీ అరవింద్ బీజేపీ పార్టీలో ఉన్నప్పటికీ, ఆయనలో పూర్తిగా కాంగ్రెస్ గుణాలే ఉన్నాయని సుఖేందర్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడుతున్న వారిని కాదని, సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తుండడం వల్లే తాము పార్టీని వీడాల్సి వచ్చిందని నేతలు స్పష్టం చేశారు.

# దెందుకూరు ప్రాథమిక పాఠశాల (హవా)నందు ఘనంగా ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జూలై 13,**



మధిర మండల పరిధిలోని దెందుకూరు ప్రాథమిక పాఠశాల (హవా) నందు ప్రీ ప్రైమరీ తరగతులను సర్పంచ్ పైడిపల్లి శ్రీనివాసరావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండల పరిధిలో మొట్టమొదటి ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించగా వాటిలో మన పాఠశాల ఎంపిక కావడం అభినందనీయమని పాఠశాల బృందాన్ని అభినందించారు.ఈ విద్యా సంవత్సరం ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థుల గణనీయంగా 95 కు పెరుగుటను చూసి హర్షం వ్యక్తం చేశారు.గ్రామ పెద్దలు రాయల ప్రసాద్ మరియు ఊట్ల రాంబాబు మాట్లాడుతూ పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా ఉందని కొనియాడారు.ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ విజయశ్రీ మాట్లాడుతూ మండలంలో ఈ విద్యా సంవత్సరం ఎన్రోల్మెంట్ టార్గెట్ ను అధిగమించిన పాఠశాలగా అభివృద్ధి చెందింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామల రావు మాట్లాడుతూ మా పాఠశాల ఎన్రోల్మెంట్ 100గా టార్గెట్ చేశామని ఈ విద్యా సంవత్సరం మా పాఠశాల నుండి నవోదయ సీట్లను టార్గెట్ గా పెట్టుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అల్పాహారంగా పులిహోర మరియు బెల్లం కుర్చీలను పంపిణీ ప్రసాద్ సమకూర్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం గరికపాటి సునీత, బండారు నాగరాజు, ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వి వెంకటేశ్వరరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం కృష్ణారావు మరియు ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ సాదం నాగ ప్రసన్న, ఆయా జిల్లేపల్లి శశి, అంగన్వాడీ టీచర్లు పి.సావిత్రి, జి కృష్ణమ్మ ఆశా వర్కర్లు పి రాజేశ్వరి, విజయమ్మ విద్యార్థుల తల్లిదండ్రులుతదితరులు పాల్గొన్నారు.

# నందిపేట గ్రామపంచాయతీ పరిధిలో రాజ్ నగర్ దుబ్బ ప్రాథమిక పాఠశాల నిర్వహించిన జాతీయ నూలి పురుగుల నివారణ కార్యక్రమంలో 8వ వార్డు సభ్యులు షేక్ పాషా పాల్గొన్నారు

**జనసముద్రం ప్రతినిధి జడల గంగాధర్ నందిపేట్ 13**



నందిపేట గ్రామపంచాయతీ పరిధిలో దుబ్బా పాఠశాలలో నిర్వహించిన జాతీయ నూలి పురుగుల నివారణ కార్యక్రమంలో వార్డు వార్డు సభ్యులు షేక్ పాషా మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం దేశ భవిష్యత్తుకు పునాది అని ప్రభుత్వం చేపడుతున్న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్డు సభ్యులు షేక్ పాషా ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పల్నాడు కలెక్టరేట్ కార్యాలయం వద్ద మహాధర్నా కార్యక్రమం చేపట్టిన ఏఐఎస్ఎఫ్ నాయుకులు

- పెండింగ్ లో ఉన్న 6,400 కోట్ల రూపాయలకు పైగా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి
- ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బందారపు యశ్వంత్ రఘువీర్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, జూలై 13;**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు లో భాగంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బందారపు యశ్వంత్ రఘువీర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అలానే పల్నాడు జిల్లా లో విద్యారంగ సమస్యల నిలయంగా మారిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందని పాఠశాల విద్య నుంచి యూనివర్సిటీల విద్య వరకు అనేక సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయని ప్రధానంగా సంక్షేమ వసతి గృహాలకు నిధులు కేటాయించక దశాబ్ద కాలంగా ఖాళీగా ఉన్న కుక్,





కమాటి, వార్డెన్ పోస్టులు భర్తీ కాకపోవడం వలన విద్యార్థులకు తీవ్ర నష్టం జరిగి గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో డ్రాప్ అవుట్స్ పెరిగిపోతున్నాయని డిగ్రీ బీటెక్ పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రాక సర్టిఫికెట్ చేతికి రాక కళాశాల చుట్టూ తిరుగుతున్నారని రాష్ట్రంలో 6400 కోట్ల రూపాయలకు పైగా బకాయిలు పెండింగ్లో ఉండిపోవడం వలన దిక్కుతోచని స్థితిలో విద్యార్థులను నెట్టేసిన ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దింపుతాము అని ఈ మహాధర్నా ద్వారా హెచ్చరించారు. రాష్ట్రంలో అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్,డిగ్రీ,పాలిటెక్నికల్ ఐటిఐ. కళాశాలలు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు విద్య అందుబాటులోకి తేవాలని కోరారు. విద్యా వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని గొప్పగా చెప్పుకుంటున్నాయి రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీలను గాలికి వదిలేసి నిధులు కేటాయించక విద్యార్థులు తక్కువ ఉన్నారని నెపంతో చాలా వరకు డిపార్ట్మెంట్లను క్లోజ్ చేస్తున్నారని యూనివర్స్ లో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు మూడు వేలకు పైగా ఖాళీగా ఉన్నాయని పోస్టులు భర్తీ చేయకపోవడం వలన యూనివర్సిటీ విద్యార్థులకు ఉన్నత విద్య దూరమవు తుందని. పల్నాడు జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసిన తర్వాత పీజీ చదువుకునే కలలు కొంటున్న విద్యార్థులకు జీవో నెంబర్ 77 వలన వారికి ఫీజు రీయంబర్స్మెంట్ వర్తించకపోవడం చాలా వరకు పీజీ కళాశాలలు మూతపడడం వలన విద్యార్థులు ఉన్నత విద్య కు దూరమవుతున్నారని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగలం పాదయాత్రలో అధికారంలోనికి వచ్చిన వెంటనే జీవో నెంబర్ 77 రద్దు చేస్తానని చెప్పి ఇంతవరకు దాన్ని ఊసే పట్టకపోవడం విద్యార్థులను మోసం చేయడమని మండిపడ్డారు

ప్రభుత్వ బీసీ,ఎస్సీ,ఎస్టీ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు 2500 నుంచి 3000 రూపాయలకు పెంచాలని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఏమో గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం మేన్యు బాగా ఉంది పెంచామని హంగులు ఆర్భాటాలు చేసుకుంటున్నారు కానీ పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు ఏ మాత్రం కూడా పెంచలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఒకటో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులకు నెలకు 1200 రూపాయలు ఇంటర్మీడియట్ విద్యార్థులకు నెలకు 1600 రూపాయలు బడ్జెట్ కేటాయిస్తే 30 రోజుల్లో ఉదయం నుంచి రాత్రి వరకు పెట్టడానికి ఏమాత్రం సరిపోవడం లేదని పేర్కొన్నారు తక్షణమే మెస్ ఛార్జీలు 2,500 నుంచి 3,000 రూపాయలకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందన లో మెమోరాండం అందచేశారు

ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గ కార్యదర్శి దుర్గా ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ నాయకులు .జగదీశ్, శ్రీనివాస,యం.మధు ,సామ్యుల్ తదితరులు పాల్గొన్నారు కలెక్టరేట్ వద్ద నరసరావుపేట

# అయోధ్య కుంభకోణంపై సిబిఐ విచారణ జరపాలి

- కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్

**నెల్లూరు, జులై 13, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

అయోధ్య రామ మందిర నిర్మాణానికి దేశవ్యాప్తంగా ప్రజల నుంచి కొన్ని వేల కోట్ల రూపాయల నిధులు వసూలు చేశారని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతా మోహన్ తెలిపారు. అయోధ్యలో జరిగిన వేల కోట్ల రూపాయల దుర్వినియోగంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సిబిఐ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం ఆయన నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టీటీడీలో చిన్న




పొరపాటు జరిగితే దానిపై సిబిఐ విచారణకు ఆదేశించారని, దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అయోధ్య రామ మందిర నిర్మాణంలో నిధుల దుర్వినియోగంపై విచారణ జరపరా అని ప్రశ్నించారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో జయలలితకు ఒక న్యాయం? జగన్ కి మరొక న్యాయమా? అని ప్రశ్నించారు. 11 కేసుల్లో, 16 సంవత్సరాలుగా న్యాయస్థానాలు జగన్ కి వెసులుబాటు కల్పించడంపై న్యాయ వ్యవస్థ పై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతున్నదని అన్నారు. ఏపీలో చంద్రబాబు పరిస్థితి ప్రజల్లో బాగాలేదని, కూటమి ప్రభుత్వ పాలనపై తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. దళిత క్రైస్తవులు కాంగ్రెస్ పార్టీని కాదని ప్రాంతీయ పార్టీల వైపు వెళ్లి కష్టాల్లో పడ్డారన్నారు. దళిత క్రైస్తవులు కాంగ్రెస్ పార్టీలోకి రావాలని, వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు, తాము అధికారంలోకి వస్తే రాజ్యాంగ సవరణ చేసి దళిత క్రైస్తవులకు ఎస్టీ హోదా కల్పిస్తామన్నారు. ముత్తుకూరులో కాలుష్యం వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. పరిశ్రమల కాలుష్యం వలన ముత్తుకూరులో పర్యావరణం దెబ్బతింటుందన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు చందన మూడి శివ, అంకయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# హామీలు నెరవేర్చలేకనే మంత్రుల పర్యటన రద్దు - పగడాల సతీష్ రెడ్డి.

**జనసముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జులై 13.**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రద్దు చేసుకున్నారని బీఆర్ఎస్ పినపాక మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి ఆరోపించారు.సోమవారం పినపాక మండలం ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన సీతారామ ప్రాజెక్టు



పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 31 నెలలు గడిచినా ముందుకు తీసుకెళ్లలేదన్నారు.పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపు మేరకు సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని, ఎన్నికల హామీలను అమలు చేయాలని వినతిపత్రం అందజేయాలని నిర్ణయించగా, బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు.రైతులకు యాప్ విధానాన్ని రద్దు చేసి నేరుగా ఎరువులు అందించాలని, సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును హౌస్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, సీనియర్ నాయకులు దాట్ల వాసుబాబు, సహకార సంఘ చైర్మన్ రవివర్మ, పోలిశెట్టి సత్తిబాబు, కొండేరు రాము, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, కాయం శేఖర్, రాయల బాబు తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మండాదిలో ఘనంగా జరిగిన

- డాక్టర్ పి రంజన్ బాబు 79 వ జయంతి వేడుకలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, జూలై 13;**

కార్డ్స్ సంస్థ అధినేత కీ.శే.డాక్టర్ పుల్లగూర రంజాన్ బాబు 79వ జయంతి వేడుకలను పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని మండాది గ్రామ ఎస్సీ కాలనీలో బాలబాట (డి ఓ) డెవలప్మెంట్ ఆర్గనైజర్లతో కలిసి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన బర్త్డే సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ కార్యక్రమానికి బాలబాట ఆర్ సి ఓ పేరుపోగు ప్రసాద్ అధ్యక్ష వహించి మాట్లాడారు.

పల్నాడు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. కార్డ్స్ సంస్థ అందిస్తున్న సేవలు మరువలేనివని వారు సామాజిక అభివృద్ధి సంస్థ ద్వారా అణగారిన వర్గాలు, దళితులు, గిరిజనులు, యువత మరియు మహిళలు సాధికారత కోసం గ్రామీణ ప్రాంతాలలోనే దళితుల విద్యా చైతన్యం కోసం వారి అభివృద్ధి కోసం చేస్తున్న కృషి అభినందనీయమని వారు అందిస్తున్న సేవలను కొనియాడారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి దాసు వంకాయలపాటి లాజర్ బాలబాట డివోలు పాల్గొని రంజాన్ బాబు కి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాలబాట గేయాలు ఆలపించారు.

బాలబాట ప్రతిజ్ఞ చేయించారు.

# నేటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో జిల్లా ఎస్పీకి ప్రజల నుండి 67 ఫిర్యాదులు

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 13:-**

మదనపల్లెలో ఈరోజు జరిగిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,. గారు ప్రజల నుండి 67 ఫిర్యాదులు స్వీకరించారు.వీటిలో భూవివాదాలు(26), ఆర్థిక(14), పరిపాలన(14), కుటుంబ(5), మోసం(3), ఘర్షణలు(2), న్యూసెన్స్(2), సైబర్(1) సమస్యలు ఉన్నాయి.భూకబ్జాలు, వడ్డీ వ్యాపారుల



వేధింపులు, సైబర్ నేరాలపై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని, సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.ఈ ఫిర్యాదులపై విచారణ వేగంగా పూర్తిచేసి, నివేదికలను వెంటనే జిల్లా ప్రధాన కార్యాలయానికి పంపాలని ఎస్పీ ఆదేశించారు.

# ఆరుద్ర నక్షత్రం--మాస శివరాత్రి సందర్భంగా శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో భక్తి వెల్లువ





- పంచామృత మహా రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన ఘనంగా నిర్వహణ
- ఆలయ అర్చకులు శ్రీ సదా నిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో

**ఎల్కతుర్తి, జూలై 13(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో సోమవారం ఆరుద్ర నక్షత్రం, మాస శివరాత్రి, మహా శైవ యోగం సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. శివునికి అత్యంత ప్రీతికరమైన సోమవారం, ఆరుద్ర నక్షత్రం ఒకే రోజు రావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.వేదమంత్రోచ్చారణల నడుమ స్వామివారికి పంచామృత సహిత మహా రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన, విశేష అర్చనలు, మహామంగళహారతి ఘనంగా నిర్వహించారు. అనంతరం మహానైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు, ప్రసాదాలను పంపిణీ చేశారు.ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగగా, భక్తులు "ఓం నమః శివాయ" నామజపంతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ, శివుని జన్మ ఆరుద్ర నక్షత్ర పర్వదినాన భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకం, బిల్వార్చన, పంచామృతాభిషేకం నిర్వహిస్తే ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సకల శుభాలు కలుగుతాయని తెలిపారు.శైవ ఆగమాలు, పురాణాల ప్రకారం ఈ పవిత్ర దినాన శివారాధన చేయడం ద్వారా విశేష పుణ్యఫలం లభిస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా దేశంలో సకాలంలో వర్షాలు కురవాలని, రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన్ ఋషి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# గుండె పోటుతో మృతి చెందిన యువకుడి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్

**వెల్దండ,జూలై,14(జనసముద్రం న్యూస్)**

వెల్దండ మండల కేంద్రానికి చెందిన బయ్య జగదీశ్ గుండె పోటుతో ఆదివారం మరణించిన ఈ విషయం తెలుసుకున్న సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ వారి కుటుంబాన్ని సోమవారం పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం కింద 5000 వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గుండాల సర్పంచి మమత వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు పాలది మల్లీశ్వరి రంగనాథం,గుద్దటి కిష్టల్,మసిగుండ్ల వెంకటేష్,
కాంగ్రెస్సీనియర్ నాయకులు, చిమ్ముల తిరుపతి రెడ్డి, మట్ట భారత్, కొయ్యల పుల్లయ్య,మట్ట నాగయ్య, దర్గయ్య, మహేష్,
తదితరులు ఉన్నారు



# నేడే డయల్ యువర్ డిఎం

**జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్ 13 జూలై**

కుషాయిగూడ పరిసర ప్రాంత ప్రజలకు తెలియజేయునది ఈ రోజున ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కుషాయిగూడ డిపో మేనేజర్ వి .వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు కావున ఆర్టీసీకి సంబంధించిన సమస్యలు సూచనలు మరియు ఫిర్యాదులను మా దృష్టికి తీసుకురావాలనీ తద్వారా ఆర్టీసీ సేవలను అభివృద్ధి పరచుకునే అవకాశం కల్పించగలరని కోరారు.

సంప్రదించవలసిన ఫోన్ నంబరు 7382826145 చేయగలరని తెలిపారు.



# ఎల్కతుర్తి మోడల్ స్కూల్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

- బట్టల వ్యాపారి దుర్మరణం

**ఎల్కతుర్తి, జూలై 13(జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ బట్టల వ్యాపారి మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ముత్తారం గ్రామానికి చెందిన పోగుల ప్రసాద్ హనుమకొండలో బట్టలు కొనుగోలు చేసి తన టీవీఎస్ ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా, టీజీ 03 సీహెచ్ 0531 నంబరు గల కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రసాద్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కారు మల్లారం గ్రామానికి చెందిన వ్యక్తి నడుపుతున్నట్లు గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎల్కతుర్తి ఎస్సై నరసింహారావు తెలిపారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# రాష్ట్ర ప్రయోజనాలే ఏకైక లక్ష్యం

- ఐఐఎం, ఐఐటీలు సాధించాల్సిందే
- సత్తుపల్లి , కోయగూడెం బ్లాకులు సింగరేణికి ఇవ్వాలి
- ప్రజాస్వామ్య స్ఫూర్తితో రాష్ట్రం కోసం కేంద్రాన్ని ఎన్నిసార్లైనా కలుస్తాం
- రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాలు సాధిద్దాం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ఎలాంటి భేషజాలు లేకుండా, కేవలం రాష్ట్ర ప్రయోజనాలే ఏకైక లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం మహాత్మా జ్యోతీ రావు పూలే ప్రజాభవన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర పార్లమెంట్ సభ్యుల సమావేశంలో ముఖ్యమంత్రి రేంవత్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం నుంచి తెలంగాణకు రావలసిన వాటాలను, నిధులను సాధ్యమైనంత వరకు సాధించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఎంపీలు అందించిన ప్రతి సలహాను, సూచనను ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ అధికారులు నోట్ చేసుకున్నారని, వాటన్నింటినీ సాధ్యమైనంత త్వరగా పూర్తి స్థాయిలో అమలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖ కార్యదర్శితో పాటు సంబంధిత అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వానికి వివిధ శాఖల సెక్రెటరీలు, మంత్రులు, ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం రాసే ప్రతి లేఖ ప్రతులను తప్పనిసరిగా తెలంగాణ భవన్ స్పెషల్ సెక్రెటరీకి పంపాలని ఆయన చెప్పారు. గతంలో పంపిన లేఖలు, భవిష్యత్తులో పంపే ఉత్తరాలు, పెండింగ్ అంశాలన్నింటినీ శాఖల వారీగా క్రోడీకరించి ఒక స్పష్టమైన డ్రాఫ్ట్ తయారు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ డ్రాఫ్ట్‌ను పార్లమెంట్ సమావేశాల సమయంలో ఎంపీలకు అందజేస్తారు. దీని ద్వారా ఎంపీలు ప్రధానమంత్రిని, కేంద్ర మంత్రులను కలిసినప్పుడు రాష్ట్ర ప్రయోజనాలను వివరించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. పార్లమెంట్ సమావేశాల సమయంలో ఎంపీలకు తక్షణ సమాచారం, సహకారం అందించడం కోసం తెలంగాణ భవన్‌లో ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ప్రత్యేక టీమ్‌ను అందుబాటులో ఉంచుతుందని ప్రకటించారు. క్వశ్చన్ అవర్‌లో సప్లిమెంటరీ ప్రశ్నలు అడగడానికి అవసరమైన డేటాను ఈ టీమ్ అందిస్తుందన్నారు.

కేంద్ర, రాష్ట్రాల్లో వేర్వేరు రాజకీయ పార్టీల ప్రభుత్వాలు ఉన్నప్పటికీ, ప్రజాస్వామ్య వ్యవస్థలో 'ఫెడరల్ స్పిరిట్' (సమాఖ్య స్ఫూర్తి), ప్రజాస్వామ్య విలువలను తాము బలంగా నమ్ముతామని డిప్యూటీ సీఎం అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసిన ప్రతి సందర్భంలోనూ ఒక పార్టీ తరఫున కాకుండా, 'తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం'గానే వెళ్తున్నామని ఆయన ప్రకటించారు. తెలంగాణ ప్రజాప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని.. ప్రజాప్రభుత్వంలో భాగమైనా మేము.. రాజకీయాలు చేయడం లేదని చెప్పారు. వివిధ కార్యక్రమాల వల్ల సమావేశానికి రాలేకపోయిన ఇతర ఎంపీలను కూడా కలిసి, ఈ సమన్వయ ప్రక్రియలో భాగస్వాములను చేయాలని అధికారులను ఆయన కోరారు. భవిష్యత్తులో పార్లమెంట్ నోటిఫికేషన్ రాగానే ఇటువంటి సమావేశాలు ఏర్పాటు చేస్తామని, తద్వారా క్వశ్చన్ అవర్ కంటే ముందే ప్రశ్నలు పంపుకోవడానికి వీలవుతుందని డిప్యూటీ సీఎం చెప్పారు. ప్రస్తుత సమావేశాల నేపథ్యంలో.. క్వశ్చన్ అవర్, జీరో అవర్, స్టాండింగ్ కమిటీలు, కన్సల్టేటివ్ కమిటీల వంటి అందుబాటులో ఉన్న ప్రతి ఫార్మాట్‌ను ఉపయోగించుకొని కేంద్రం దృష్టికి రాష్ట్ర అంశాలను తీసుకెళ్లాలని ఎంపీలను డిప్యూటీ సీఎం కోరారు. దీనితో పాటు అందరూ కలిసి డెలిగేషన్ లాగా వెళ్లి కేంద్ర మంత్రులను కలిస్తే దానికి ప్రాముఖ్యత ఉంటుందని, మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాలు జరిగే సమయంలో ముఖ్యమంత్రి గానీ, తాను గానీ స్వయంగా ఢిల్లీకి వస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు. అక్కడ ఎంపీలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఏ ఏ అంశాలపై ఒత్తిడి తేవాలనే దానిపై చర్చిస్తామన్నారు.

గోదావరి పరివాహక ప్రాంతంలోని బొగ్గు బ్లాకులను ఎలాంటి వేలం లేకుండా సింగరేణికే కేటాయించేలా కేంద్రం మీద ఒత్తిడి తీసుకురావాలని డిప్యూటీ సీఎం చెప్పారు. గతంలో ప్రయివేట్ వ్యక్తులకు కేటాయించిన సత్తుపల్లి, కోయగూడెం 3 బ్లాకులను తిరిగి సింగరేణికి కేటాయించేలా కేంద్రం మీద ఈ సమావేశాల్లో ఒత్తిడి తీసుకురావాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోని అతిపెద్ద ప్రభుతరంగ సంస్థ అయిన సింగరేణిని బతికించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

హైదరాబాద్‌కు సెమీకండక్టర్ వంటి భారీ ప్రాజెక్టు రావడం అనేది ఒక పెద్ద 'గేమ్ ఛేంజర్' అవుతుందని భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి ప్రతిష్టాత్మకమైన సెమీకండక్టర్ ప్రాజెక్టును తీసుకురావడమే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. భవిష్యత్ అంతా సాంకేతికతపైనే ఆధారపడి ఉన్నందున, సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు

జీఎస్టీ వచ్చినప్పటి నుంచి పన్నులన్నీ రాష్ట్రం నుంచి కలెక్ట్ అయ్యి సెంట్రల్ పూల్‌కి వెళ్తున్నాయి. అక్కడ నుంచే పంపిణీ జరుగుతోందన్నారు. కాబట్టి కేంద్రం దగ్గరకు వెళ్లి మన రాష్ట్ర వాటాను మనం తెచ్చుకోవడం మినహా వేరే మార్గం లేదుని ఎంపీలతో భట్టి విక్రమార్క చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ప్రజాప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవు, ఎన్నిసార్లు అయినా కలవడానికి సిద్ధమని డిప్యూటీ సీఎం చెప్పారు.

సాగునీటి ప్రాజెక్టుల క్లియరెన్సులకు సంబంధించిన పూర్తి డీటెయిల్డ్ ఇన్ఫర్మేషన్‌ను ఎంపీలకు అందిస్తామని చెప్పారు. అవసరమైతే రాష్ట్ర ఇరిగేషన్ మంత్రితో కలిసి అందరూ కేంద్రానికి రిప్రజెంట్ చేయాలని కోరారు. రాష్ట్రానికి రావలసిన ఐఐఎం (××వీ), ఐఐటీ (××ు) వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను తప్పనిసరిగా సాధించుకోవాల్సి ఉందన్నారు. రైల్వే నెట్‌వర్క్ విస్తరణ వల్ల రాష్ట్రానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున అందించాల్సిన భూసేకరణ లేదా ఇతర సహకారాలను వంద శాతం అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పరస్పర సహకారం ఉండాలి

- ఎంపీల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పరస్పర సహకారం ఉంటేనే తెలంగాణను అభివృద్ధి పథం వైపు నడిపించగలం
రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నా రు
హైదరాబాద్ కు ××వీ ను తీసుకురావాలి... ఇందుకు బీజేపీ ఎంపీలు చొరవ చూపాలి
మెట్రో విస్తరణకు కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం
మెట్రో విస్తరణకు సంబంధించి రుణాల ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చూడాలని తెలిపారు
=== భూసేకరణ ఒక కొలిక్కి వచ్చింది.. కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుని === ను పూర్తి చేసుకోవాలి
మూసీ పునరుజ్జీవానికి సంబంధించి కేంద్రం నుంచి అర్బన్




ఛాలెంజ్ ఫండ్ కోసం అనుమతులు వచ్చేలా కృషి చేయాలి
సాగునీటికి సంబంధించి తుంగభద్ర గేట్స్ ప్రారంభోత్సవం సందర్భంగా సీఆర్ పాటిల్ గారితో చర్చించాం అని
ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ నుంచి చూడా ఇవ్వాల్సి ఉంది
డిండి-30 టీఎంసీలకు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు-90 టీఎంసీలకు చూడా ఇవ్వాల్సి ఉందన్నారు
చూడా అంశం చర్చల దశలో ఉంది... ఈ విషయంలో కేంద్రం కూడా చొరవ చూపాలి
120 టీఎంసీలకు కేంద్రం అనుమతులు వస్తే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసుకోవచ్చు
గోదావరి, కావేరి నదుల అనుసంధానంతో రాష్ట్రానికి ప్రయోజనం ఉంటుంది అని తెలిపారు
కేంద్రం సహకరిస్తే కేంద్రం సహకరించిందని మేం నిర్మొహమాటంగా చెబుతాం అని
కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని ఒప్పుకునేందుకు మాకు ఎలాంటి భేషజాలు లేవు
తుమ్మిడిహట్టి, పోర్ట్ కనెక్టివిటీ, బుల్లెట్ ట్రైన్, ఆదిలాబాద్, వరంగల్ ఎయిర్ పోర్ట్ కు సంబంధించిన అనుమతులు వీలైనంత త్వరగా పూర్తి చేసుకునేలా చూడాలి.అని అన్నారు

## 96,81,855 మంది చిన్నారులకు ఆల్బెండజోల్ ట్యాబ్లెట్ల పంపిణీ ప్రారంభం

- రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

పిల్లల్లో నులిపురుగుల (నట్టలు) సమస్యను నివారించేందుకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆల్బెండజోల్ ట్యాబ్లెట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ స్కూల్ పిల్లలకు మంత్రి ట్యాబ్లెట్స్ పంపిణీ చేశారు అనంతరం మంత్రి మాట్లాడుతూ.. 1 నుంచి 19 సంవత్సరాల వయస్సున్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్ర తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పిల్లల్లో నులిపురుగులు ఉండడం వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం, బరువు తగ్గడం వంటి సమస్యలు వస్తాయని తెలిపారు. ఈ సమస్యల కారణంగా చదువుపై పిల్లల శ్రద్ధ తగ్గిపోయే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. నులిపురుగులు బయటకు కనిపించకపోయినా పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, అందుకే ప్రతి చిన్నారికి



ఆల్బెండజోల్ మాత్ర తప్పనిసరిగా వేయించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో జరుగుతున్న ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలని కోరారు.

ఈ మాత్ర వల్ల నులి పురుగుల సమస్య తొలగిపోయి పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని, తిన్న ఆహారంలోని పోషకాలు శరీరానికి బాగా అందుతాయని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని, చదువుపై ఏకాగ్రత, నేర్చుకునే సామర్థ్యం కూడా మెరుగుపడుతాయని వివరించారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం మాత్రలు వేయడంతోనే ముగిసిపోదని మంత్రి పేర్కొన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన తాగునీరు ఉపయోగించడం, పండ్లు, కూరగాయలను శుభ్రంగా కడిగి తినడం వంటి మంచి అలవాట్లపై కూడా పిల్లలకు, వారి తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు.

విద్యాశాఖ, మహిళా-శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో ఆరోగ్య శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 1 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సున్న 96,81,855 మంది చిన్నారులు, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈరోజు ఏ కారణంతోనైనా మాత్ర వేయించుకోలేకపోయిన పిల్లలకు జూలై 20న మాప్-అప్ కార్యక్రమం ద్వారా తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్ర వేయనున్నారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, హైదరాబాద్ డీఎంహెచ్‌వో డాక్టర్ పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబాన్ని పరామర్శించిన

మనవడు వేదాంత్ రాఘవ కిష్టయ్య ను ఆశీర్వదించి, కూతురు డాక్టర్ ప్రియాంక మెడిసిన్ పీజీ విద్య కోసం కేసీఆర్ ఇచ్చిన చెక్కు అందించారు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు (కేటీఆర్) కరీంనగర్‌లో తెలంగాణ ఉద్యమ అమరవీరుడు, దివంగత కానిస్టేబుల్ కిష్టయ్య నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అమరవీరుడు కిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, డా సంజయ్ , స్థానిక ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిష్టయ్య సతీమణి పద్మావతి , కుమారుడు శ్రీ రాహుల్ , కోడలు వర్ష , కుమార్తె డాక్టర్ ప్రియాంకలతో కేటీఆర్ ఆత్మీయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి



తెలుసుకున్నారు.ఇటీవల జన్మించిన కిష్టయ్య మనవడు బేబీ వేదాంత్ రాఘవ కిష్టయ్య ను కేటీఆర్ ఆశీర్వదించారు. చిన్నారికి వస్త్రాలు, కానుకలు అందజేయడంతో పాటు, కిష్టయ్య పేరులోని 'ఖ' అక్షరంతో రూపొందించిన ప్రత్యేక లాకెట్‌ను బహూకరించారు. దీంతో పాటు కేసీఆర్ కిట్ అందించారు.అలాగే, కిష్టయ్య కుమార్తె డాక్టర్ ప్రియాంక మెడిసిన్ పీజీ విద్యాభ్యాసం కోసం బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీ కేసీఆర్ ప్రకటించిన ఆర్థిక సాయంలో భాగంగా ఫీజుల చెక్కును కేటీఆర్ అందజేశారు.కుటుంబ సభ్యులతో కొంతసేపు ఆత్మీయంగా గడిపిన కేటీఆర్, అమరవీరుడు కిష్టయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.తమ ఇంటికి వచ్చి పరామర్శించి, మనవడిని ఆశీర్వదించి, కుటుంబానికి ధైర్యం చెప్పడంతో పాటు కుమార్తె విద్యకు ఆర్థిక సాయం అందించిన కేటీఆర్‌కు కిష్టయ్య కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కేటీఆర్ చూపిన ఆప్యాయత, ఆదరణ కుటుంబ సభ్యులను భావోద్వేగానికి గురిచేసింది.అని అన్నారు

## పత్రికా విలేకరులతో దురుసుగా ప్రవర్తించిన ఎఫ్ఆర్ఓ స్నేహలత .



జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి జూలై 13.

పోడుభూముల విషయంలో అటవీధికారులు,. పోడుసాగుదారుల మధ్య ఉద్రిక్తత జరుగుతుందన్న విషయం తెలుసుకుని ఘటనస్థలానికి చేరుకున్న పత్రికామిత్రులకు అటవీధికారులనుండి చుక్కెదురయింది. పినపాక మండలం, బోటిగూడెం ఫారెస్ట్ బీట్ పరిధిలో ఐందగిరినగరం పోడుసాగుదారులకు, అటవీ అధికారులకు మధ్య సోమవారం నాడు ఘర్షణ చోటుచేసుకుంది. విషయం తెలిసి అక్కడికి చేరుకున్న విలేకరుల పై అటవీ శాఖ అధికారులు తమ అధికార జులుంని ప్రదర్శించారు . పోడు రైతులతో జరుగుతున్న ఘర్షణను చిత్రీకరిస్తున్న సమయంలో ఏడుళ్లబయ్యారం అటవీ రేంజ్ అధికారిని స్నేహలత విలేకరులపై తన ప్రతాపాన్ని చూపించారు.అడవిలోకి మీకు ప్రవేశం లేదని, ఎవరి అనుమతి తీసుకున్నారని ప్రశ్నించారు. మేము ఫోటోలు పెడతాం.... మీరు వార్తలు రాసుకోండని.. ఎద్దేవ చేశారు. అటవీ చట్టాల ప్రకారం అడవిలోకి వస్తే కేసులుపెడతామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభంగా చెప్పుకునే విలేకరులపై అధికారుల దురుసు ప్రవర్తన అక్కడ ఉన్న పలువురు విస్మయానికి గురి చేసింది.

## ఐటీడీఏకు భారీ ర్యాలీ.. క్రాస్‌రోడ్డులో గిరిజనుల నిరసన.

జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూలై 13.



పినపాక మండలం నుంచి సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చలో ఐటీడీఏ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ-బయ్యారం క్రాస్‌రోడ్డులో గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించగా జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొని తమ పోడు సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఐటీడీఏ కార్యాలయానికి బయలుదేరిన గిరిజనులు తమ డిమాండ్ల సాధన కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్, కరకగూడెం మండల కార్యదర్శి కొంతరావు, జిల్లా నాయకులు మడివి రమేష్, మండల నాయకులు కురసం లక్ష్మయ్య మడివి జోగయ్య, భారీ సంఖ్యలో పోడు గిరిజనులు పాల్గొన్నారు.

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ అభయమస్తు పథకాన్ని ఆవిష్కరించిన ఫౌండర్ ప్రెసిడెంట్ తిరివీధి వేణుగోపాల్

జనసముద్రంన్యూస్, జూలై 13 ;





విజయవాడ అజిత్ సింగ్ నగర్ లో గల గుజ్జల సరళ దేవి ఫంక్షన్ హాల్ నందు వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సి ఎల్ టి ఎస్ మరియు జట్ 2026 ట్రైనింగ్ సెమినార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి లైఫ్ టైం మెంబర్స్ కు అభయమస్తు పథకాన్ని ప్రారంభించి వాటి విధివిధానాలను, జాగృతిలో ఉన్న వివిధ సేవా కార్యక్రమాలను, వాటి విధి విధానాలను, సంస్థ యొక్క విధి విధానాలను, ఫోటో కాల్ నియమాలను, క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ వివరాలను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నాగసూరి మురళీమోహన్, ఇంటర్నేషనల్ సెక్రెటరీ అద్దగళ్ల సునీత దేవి, అభయమస్తు స్కీం చైర్మన్ సంబారి నాగేశ్వరరావు, ఇంటర్నేషనల్ ఆఫ్ ఛైర్మన్ తుమ్మల సాయి నాగభూషణం, వివిధ కమిటీ చైర్మన్లు ,ఐసిస్ ఆఫీసర్స్, జిల్లా గవర్నర్లు, జిల్లా ఆఫీసర్స్, అన్ని క్లబ్బుల పి ఎస్ టి లు తదితరులు పాల్గొన్నారు.

## సొంత నివాసంలో ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 13



చిన్నమండెం మండలం పడమటికోన గ్రామ పంచాయతీ పరిధిలోని బోరెడ్డిగారిపల్లెలో ఉన్న తన సొంత నివాసంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన & క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు.

రాయచోటి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతిపత్రాలను మంత్రి కి అందజేయగా, ప్రతి సమస్యను శ్రద్ధగా విని సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యమని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు

## ఎమ్మెల్యే అంజిబాబు సతీమణి సత్యవాణి





**భీమవరం జులై 13 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆరోగ్యం కుదుటపడి త్వరగా కోలుకోవాలని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) సతీమణి సత్యవాణి ప్రత్యేక పూజలను నిర్వహించారు. చిన గొల్లపాలెంలోని శ్రీపార్వతీ సమేత మల్లికార్జున స్వామివారికి ఆలయ అర్చకులు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలను నిర్వహించారు. అందరి శ్రేయస్సు కోరే వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నట్లు తెలిపారు.

## బోగారం గ్రామాన్ని కీసర డివిజన్‌లో కలపాలని వినతి







**కీసర మండల్, మేడ్చల్ జిల్లా,**
**జనసముద్రం న్యూస్. ఎస్ బాలకృష్ణ రెడ్డీ :**

నేడు మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కమీషనర్ గారిని కలిసి బోగారం గ్రామాన్ని కీసర డివిజన్‌లో కలపాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.

బోగారం గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ చర్య తీసుకున్నాము. కమీషనర్ గారు సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమం లో బోగారం గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు సుంకరి జైహింద్ రెడ్డి , టీడీపీ మేడ్చల్ అసెంబ్లీ ఇంచార్జ్ సుంకరి వెంకటేష్ , బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిచేలిమి కృష్ణ ,రైతు బంధు కన్వీనర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పడమటి నర్సింహా రెడ్డి ,మాజీ డైరెక్టర్,కాంగ్రెస్ నాయకులు మునిగొండ శివయ్య, బీజేపీ మండల వైస్ ప్రెసిడెంట్ గోసుల శ్రీనివాస్ పాల్గొన్నారు

## మాస శివరాత్రి సందర్బంగా కీసర గుట్టలో ప్రత్యేక పూజలు

**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా,**
**జనసముద్రం న్యూస్. ఎస్ బాలకృష్ణ రెడ్డీ :**

మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా కీసర గుట్టలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో మాస శివరాత్రి సందర్భంగా ఆలయ అర్చకులు గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ తటాకం వెంకటేష్ శర్మ అన్నారు.





## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




**జనసముద్రం ప్రతినిది శ్రీనివాస్.**

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు మరియు రాంరెడ్డి లయన్ ఐ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆమనగల్ పట్టణంలోని లయన్స్ క్లబ్ వారి రామ్ రెడ్డి వారి విజన్ సెంటర్లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆమనగల్లు మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాముతో కలిసి క్లబ్ కార్యదర్శి గంగుల శ్రీనివాస్ రెడ్డి. ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి. మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వృద్ధాప్య దశలో కంటిచూపు మందగించిన వారిని క్యాంపుల ద్వారా గుర్తించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ శిబిరంలో కంటి వైద్యులు ఎం చంద్రశేఖర్ 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 18 మందిని ఐఓఎల్ ఆపరేషన్ నిమిత్తం రామ్ రెడ్డి లయన్ ఐ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ నటరాజ్ బి యాదయ్య, ఐదవ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము, కంటి వైద్య నిపుణులు ఎం చంద్రశేఖర్, కోఆప్షన్ సభ్యులు లయన్ చుక్కా అల్లాజీ గౌడ్, కర్నాటి కొండల్ రెడ్డి, క్లబ్ పి ఆర్ ఓ ఎం ఏ పాష, శిరీష ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



**- ఆరోగ్యవంతమైన బాల్యానికి ముందుఅడుగు**
**- సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు**

**వెల్దండ,జూలై,14(జనసముద్రం న్యూస్)**

పిల్లల శారీరక,మానసిక ఎదుగుదలకు నులిపురుగులు ప్రధాన ప్రతిబంధకంగా మారుతున్నాయని,వాటి నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని చెర్కూర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు పిలుపునిచ్చారు, జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రంలో మరియు ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు, అనంతరం సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు మాట్లాడుతూ ఒకటి నుండి 18 సంవత్సరాల వయస్సులోపు ఉన్న ప్రతి ఒక్కరికి నులిపురుగుల నివారణ మాత్రలు వేయించడం అత్యంత ఆవశ్యకమన్నారు, నులిపురుగుల వల్ల పిల్లలలో రక్తహీనత, పోషకాహార లోపం ఆకలి మందగించడం వంటి సమస్యలు తలెత్తుతాయని, దీనివల్ల చదువుల లో కూడా వెనకాబడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండలు, ఎనిమిదవ వార్డ్ మెంబర్ పురుగుల లాలయ్య, ఏడవ వార్డు మెంబర్ కేశమోని పూజ,ప్రాథమిక పాఠశాల సిబ్బంది,పంచాయతీ కార్యదర్శి బాలరాజు, గ్రామ వైద్యాధికారి పద్మ, ఆశ వర్కర్ అరుబాయ్, కేశమోని జంగయ్య తదితరులు పాల్గొన్నారు

# మిస్టరీగా మారిన వ్యవసాయ అధికారి మరణం.

**- గత నెలలో గుండెపోటుతో మృతి చెందిన శ్రీహరి**
**- తాజాగా అనుమానాలు ఉన్నాయంటూ ఆయన భార్య ఎస్పీకి ఫిర్యాదు**
**- ప్రత్యేక దర్యాప్తు ఆదేశించిన ఎస్పీ అజిత వేజెండ్ల**



**నెల్లూరు,జులై 13. జనసముద్రం జిల్లా ప్రతినిధి**

గత నెల 15వ తేదీ హఠాన్మరణం చెందిన బుచ్చిరెడ్డిపాలెం వ్యవసాయ అధికారి నడవాటి శ్రీహరి మృతి ఉదంతం కొత్త మలుపు తిరిగింది. తన భర్త మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ ఆయన భార్య నడవాటి లావణ్య జిల్లా ఎస్పీకి సోమవారం పీజీఆర్ఎస్ లో ఫిర్యాదు చేయడం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై స్పందించిన జిల్లా ఎస్పీ అజిత ప్రత్యేక దర్యాప్తుకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజులుగా పోలీసులు అనుమానితులను అదుపులో తీసుకొని ఉన్న స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం

**అసలు ఏం జరిగిందంటే..**

గత ఏడాది కాలంగా బుచ్చిరెడ్డిపాలెంలో మండల వ్యవసాయ అధికారిగా నడవాటి శ్రీహరి పనిచేస్తున్నారు. సన్నిహితులు ఆయన బంధువుల కథనం మేరకు ఉద్యోగ నిర్వహణలో ఇప్పటివరకు శ్రీహరికి ఎటువంటి అవినీతి మరకలు లేవు. తోటి ఉద్యోగుల తో పాటు రైతులతోనూ ఆయన కలివిడిగా ఉంటూ సౌమ్యంగా వ్యవహరిచేవారు. కార్యాలయానికి వచ్చే రైతుల సమస్యలను సైతం ప్రత్యేక చొరవ తీసుకునే పరిష్కరించేవారు. మండలంలోని స్థానిక మినగల్లు గ్రామంలో నివసించే ఆయనకు.. భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నేపథ్యంలో గత నెల 15వ తేదీన కార్యాలయంలో విధులు ముగించుకుని ఇంటికి వెళ్లిన ఆయన తన బావమరితో కలిసి కారు తీసుకుని పెంచలకోనకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో గుండెపోటుకు గురయ్యారు. దీంతో డ్రైవర్ తో పాటు ఆయన బామ్మర్ది మార్గమధ్యంలోని ఆదురుపల్లిలో ఓ ఆర్ఎంపీ డాక్టర్ వద్దకు వెళ్లి ప్రాథమిక చికిత్సతో పాటు సిపిఆర్ చేయించారు. అయితే అప్పటికై ఆయన మృతిచెందడంతో నేరుగా మినగల్లులోని ఆయన నివాసానికి తీసుకొచ్చారు.

**అంత్యక్రియల రోజు హై డ్రామా**

తర్వాతి రోజు ఉదయం శ్రీహరి గుండెపోటుతో మృతి చెందారని చెప్పిన కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. దీంతో ఆయన మృతదేహాన్ని చూసేందుకు బంధువులు సహ ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అంత్యక్రియల క్రతువుల కోసం మృదేహానికి బట్టలు తీసి స్నానం చేయించాల్సి ఉండగా అక్కడే ఉన్న కుటుంబ సభ్యులు బట్టలు తీయాల్సిన అవసరం లేదని.. అలాగే స్నానం చేయించాలంటూ పట్టుబట్టారు. అప్పటిసమయంలో ముఖంపై ఉన్న గాయాన్ని చూసి అనుమానాలు వ్యక్తం చేసిన సహ ఉద్యోగులు స్థానికులు..స్నానం చేయించే సమయంలో హృదయం పై ఉన్న చొక్కాను తొలగించి చూశారు. దీంతో ఆయన మెడతో పాటు చాతి పొట్ట బాగాల్లో గాయాలు ఉన్నట్లు గుర్తించి,గుండెపోటుతో మృతి చెందితే గాయాలు ఎలా అయ్యాయని కుటుంబ సభ్యులను ప్రశ్నించారు. దీనిపై దాటివేత వారు ధోరణితో సమాధానం చెప్పడంతో అక్కడున్నవారు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

**పోలీసుల నిర్లక్ష్యం..**

సమాచారం అందుకున్న బుచ్చిరెడ్డిపాలెం సిఐ శ్రీనివాసరావు సిబ్బందితో అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను విచారించారు. అయితే ఆ సమయంలో ఆయన భార్య ఇతర కుటుంబ సభ్యులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. దీంతో సీఐ అక్కడున్న స్థానికులు శ్రీహరి సహోద్యోగులతో ఎవరైనా ఫిర్యాదిస్తే మాత్రమే మృదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి విచారణ చేపడతామి చెబుతూ ఫిర్యాదు చేసేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో అక్కడ నుంచి వెళ్లిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు అని మృతదేహాన్ని దహనం చేసి అంతక్రియలను పూర్తి చేశారు.

**అనుమానాలు ఇవే..**

వ్యవసాయ అధికారి శ్రీహరి మొదటి భార్యతో విడాకులు తీసుకొని ప్రస్తుతం భార్యగా ఉన్న లావణ్యను వివాహం చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే లావణ్యతో పాటు ఆమె కుటుంబ సభ్యులకు శ్రీహరికి మధ్య సఖ్యత ఉండేది కాదని స్థానికులు చెబుతున్నారు. శ్రీహరికి వారసత్వంగా వచ్చిన పొలాలు ఇతర ఆస్తులు పెద్ద ఎత్తున ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆస్తికోసం ఆయన భార్య తరపున ఉన్న కుటుంబ సభ్యులే ఆయనను హత్య చేసి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పైపెచ్చు అంత్యక్రియల రోజు ఆయన మృతదేహంపై గాయాలు ఉండడండ మృతదేహాన్ని పూడ్చి పెట్టకుండా హడావిడిగా దహనం చేయడం పెద్ద ఎత్తున అనుమానాలకు తావిస్తోంది. మరోవైపు దాదాపు 20 రోజుల తర్వాత ఆయన భార్య స్థానిక పోలీసుల కాకుండా జిల్లా ఎస్పీకి పీజీఆర్ఎస్ లో ఫిర్యాదు చేయడం ఈ అనుమానాలు బలపడుతున్నాయి.

**డీఎస్పీ విచారణ..**

ఆయన భార్య ఫిర్యాదు పై జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఇప్పటికే విచారణ చేపట్టిన పోలీసులు పలువురు అనుమానితులను అదుపులో తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. శుక్రవారం నెల్లూరు రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు రూరల్ సీఐ వేణు తో కలిసి బుచ్చిరెడ్డిపాలెం పోలీస్ స్టేషన్ సందర్శించి కేసు దర్యాప్తుపై స్థానిక పోలీసులను ఆరా తీసి సమీక్ష జరిపారు. ఈ కేసు పై ప్రస్తుతం విచారణ జరుగుతోందని త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తామని ఆయన మీడియాకు తెలిపారు.

## ఒంటిమిట్టలో నూతన ఆర్టీసీ బస్టాండు నిర్మించాలని తా హసిల్దార్ కు వినతి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జులై 13:**

ఒంటిమిట్టలో నూతన ఆర్టీసీ బస్టాండ్ నిర్మించాలని ఒంటిమిట్ట మండల బిజెపి అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్ రాజు సోమవారం ఒంటిమిట్ట తాహసిల్దార్ దామోదర్ రెడ్డికి ప్రజల సంతకాలతో కూడినవినతి పత్రం అందించాడు. ఈ సందర్భంగా భాను ప్రకాష్ రాజు మాట్లాడుతూ ఒంటిమిట్ట కోదండ రామాలయం రాష్ట్ర ప్రభుత్వ అధికారిక దేవస్థానముగా ప్రకటించిన తర్వాత నిత్యం వేలాదిగా భక్తులు, పర్యాటకులు వస్తుంటారన్నారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు లక్షలాదిగా భక్తులు తరలివస్తుంటారు. ప్రస్తుతం ఉన్న ఆర్టీసీ బస్టాండ్ లో సగం టీ స్టాల్ దుకాణానికి సగం ద్విచక్ర వాహనాలకు అడ్డాగా మారింది. ఈ ప్రాంతానికి వచ్చే భక్తులు యాత్రికులకు బస్టాండ్ ఎక్కడుందో తెలియక తీవ్ర అసౌకర్యానికిగురవుతున్నారు అన్నారు. బస్టాండులో మరుగుదొడ్లు లేక ఆడ భక్తులు యాత్రికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.






అన్నారు. ఇప్పటికైనా ఒంటిమిట్టలో నూతన ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతకు జిల్లా పోలీసుల ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు




**నెల్లూరు, జులై 13, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు జిల్లా ఎస్పీ డా. అజిత వెజెండ్ల ఆదేశాలతో శక్తి యాప్, ఆపరేషన్ చిన్నారి తల్లి, ఆపరేషన్ దండాయనపై విస్తృత ప్రచారం

మహిళలు, బాలికలు మరియు చిన్నారుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ సిహెచ్ సౌజన్య సూచనలుతో జిల్లా వ్యాప్తంగా శక్తి యాప్, ఆపరేషన్ చిన్నారి తల్లి మరియు ఆపరేషన్ దండాయన కార్యక్రమాలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఇందులో భాగంగా ప్రత్యేక శక్తి బృందాలు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, విద్యాసంస్థలు, వాణిజ్య సముదాయాలు మరియు ఇతర ప్రజా ప్రదేశాలలో మహిళలు, విద్యార్థినులు, తల్లిదండ్రులు మరియు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయి.

ఈ సందర్భంగా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే విధానం, యాప్‌లోని భద్రతా ఫీచర్లు, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే విధానం మరియు యాప్ ద్వారా పోలీసులు తక్షణ సహాయం అందించే విధానాన్ని ప్రజలకు వివరించారు. ఆపద సమయంలో శక్తి యాప్‌ను వినియోగించడం ద్వారా వేగవంతమైన పోలీసు సహాయం పొందవచ్చని తెలిపారు.

అదేవిధంగా బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, మానవ అక్రమ రవాణా నిరోధం, పోక్సో చట్టం ( పి ఓ సి ఎస్ ఓ ) అమలుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. "చిన్నారుల రక్షణ కుటుంబ బాధ్యత మాత్రమే కాదు, సమాజం మొత్తం బాధ్యత." అనే సందేశంతో ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారు.

అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం కోసం 112, చిన్నారుల రక్షణ మరియు సహాయం కోసం 1098, సైబర్ నేరాలు మరియు ఆన్‌లైన్ మోసాల ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలని సూచించారు.

మహిళలు, బాలికలు మరియు చిన్నారుల భద్రతకు జిల్లా పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ పోలీసు శాఖ అందిస్తున్న భద్రతా సేవలు, సాంకేతిక సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ ఐపీ. అజిత వేజెండ్ల, ప్రజలకు పిలుపునిచ్చారు.

H.O. Mobile : 9494184136
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# ఏ.పీ.ఎస్.ఆర్టీసీ,దివ్యాంగ ఉద్యోగుల బ్లాక్ లాగ్ పదోన్నతులను భర్తీ చేయండి

## రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం



**గుంటూరు జనసముద్రం న్యూస్ జూలై 13**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఏ.పీ.ఎస్.ఆర్టీసీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ దివ్యాంగ ఉద్యోగుల బ్లాక్ లాగ్ పదోన్నతులను వెంటనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారికి ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారికి ఆ శాఖ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డి ఇ ఏ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం ప్రత్యేక వినతి పత్రాల ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

వివరాలలోకి వెళితే 13-07-2026 మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డి ఇ ఏ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం ప్రత్యేక వినతి పత్రాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ప్రత్యేక పోస్ట్ ద్వారా పంపించినట్లు మీడియా సమావేశంలో తెలిపారు.

# వైఎస్పీఏ రాష్ట్ర స్థాయి అండర్-19 కబడ్డీ పోటీల్లో ఏపీఆర్జేసీ విద్యార్థుల సత్తా నలుగురికి స్వర్ణ పతకాలు

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూలై 13**

యూత్ అండ్ స్పోర్ట్స్ ప్రమోషన్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జూలై 11, 12 తేదీల్లో నిర్వహించిన రెండవ రాష్ట్ర స్థాయి అండర్-19 కబడ్డీ చాంపియన్‌షిప్2026లో ఏపీఆర్జేసీ, నాగార్జునసాగర్ విద్యార్థులు అద్భుత ప్రతిభ చూపుతూ స్వర్ణ పతకాలు పొందారు.

స్వర్ణ పతకాలు పొందిన విద్యార్థులు:

కె. హర్ష రెండవ సంవత్సరం ఎం ఈ సి

ఎ. అజిత్ మొదటి సంవత్సరం సి ఈ సి

వై. దేవేంద్ర మొదటి సంవత్సరం సి ఈ సి

సి హెచ్. ప్రవీణ్ మొదటి సంవత్సరం సీఈసీ

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. హేమాంబర రెడ్డి, శారీరక విద్యా సంచాలకులు ఎస్‌కె. అబ్దుల్ రషీద్, అధ్యాపకులు మరియు సిబ్బంది విజేతలను ఘనంగా అభినందించారు. విద్యార్థుల కృషి,




నియముకాలం మరియు శిక్షణ ఫలితమే ఈ విజయాన్ని సాధించిందని వారు చెప్పారు.

భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లోనూ రాణించి కళాశాల ప్రధానమైన విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. విజయం సాధించడంలో సహకరించిన తల్లిదండ్రులు, కోచ్‌లు మరియు శిక్షకులకు కూడా ప్రత్యేక అభినందనలు తెలిపారు

# బుచ్చి పోలీస్ స్టేషన్ పై ఎస్పీ అజిత వేజెండ్ల వేటు




- **సీఐ మాతంగి శ్రీనివాస్ రావు సస్పెండ్**
- **23 మంది సిబ్బంది బదిలీ.**
- **మండల వ్యవసాయ అధికారి శ్రీహరి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీస్ సిబ్బంది.**

**నెల్లూరు, జూలై 13, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు జిల్లాలో బుచ్చిరెడ్డిపాలెంలో సంచలనం సృష్టించిన మండల వ్యవసాయ అధికారి శ్రీహరి హత్య కేసులో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తొలుత ఈ ఘటనను గుండెపోటుగా చిత్రీకరించారనే ఆరోపణల నేపథ్యంలో బాధిత కుటుంబం జిల్లా ఎస్పీ అజిత వేజెండ్లకు ఫిర్యాదు చేసింది. ఎస్పీ ఆదేశాలతో జరిగిన సమగ్ర విచారణలో ఇది హత్యేనని నిర్ధారణ కావడంతో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మృతుడి బావమరిది హరికృష్ణ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సమాచారం.

ఈ ఘటనలో బాధిత కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మరోవైపు, కేసు దర్యాప్తులో నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలతో బుచ్చిరెడ్డిపాలెం సీఐ మాతంగి శ్రీనివాసరావును సస్పెండ్ చేయడంతో పాటు, ఆ సర్కిల్‌లో పనిచేస్తున్న మొత్తం23.మంది సిబ్బందిపై కూడా వేటు వేస్తూ జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ పరిణామం రాష్ట్రవ్యాప్తంగా పోలీసు వ్యవస్థ పనితీరుపై చర్చకు దారితీసింది.

అయితే, హత్యను గుండెపోటుగా చిత్రీకరించడంలో సీఐ పాత్ర ఉందా లేదా అన్న అంశం దర్యాప్తులో తేలాల్సి ఉంది. అదే సమయంలో, నిందితులకు మద్దతుగా పోలీసు అధికారులు భారీగా నగదు తీసుకున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దర్యాప్తు జరిగితేనే పూర్తి వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# తాగునీటి సమస్యలపై దృష్టి సారించాలి

**జనసముద్రం న్యూస్ ,జులై.13.**
**గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.**

మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్యలపై దృష్టి సారించాలని ఎంపీడీవో ఎండీ ఇమ్రాన్ ఆదేశించారు. సోమవారం గుడ్లవల్లేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇమ్రాన్ అధ్యక్షతన మండలంలోని అన్ని పంచాయతీ అభివృద్ధి అధికారులతో భౌతిక సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. రూపేష్, డిప్యూటీ ఎంపీడీఓ జి.ఎస్.ఎస్.అంజనాదేవి పాల్గొన్నారు. సమావేశంలో గ్రామాల్లో ఐవీఆర్ఎస్ కాల్స్‌కు సకాలంలో స్పందించడం, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం, ప్రతి గ్రామంలో సురక్షితమైన తాగునీటి సరఫరా, తాగునీటి వనరుల నిర్వహణ, క్లోరినేషన్ చర్యలు, అలాగే పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ, గ్రామాల పరిశుభ్రతపై ప్రత్యేకంగా సమీక్షించారు.



ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఐవీఆర్ఎస్ ద్వారా నమోదయ్యే ప్రతి ఫిర్యాదును నిర్దేశిత గడువులో పరిష్కరించాలని సూచించారు. తాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని పీడీవోలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని గంగానమ్మకు జలాభిషేకం.





**జనసముద్రం న్యూస్ ,జులై.13.**
**గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం.**

మండలంలోని చంద్రాల శివారు సింగలూరులో వర్షాలు కురవాలని కోరుకుంటూ గ్రామంలోని మహిళలు తమ ఇలవేల్పు శ్రీ గంగానమ్మ తల్లికి నీటి బిందెలతో జలాభిషేకం చేశారు. సాగునీరు సరిగా అందక...

వర్షాలు సకాలంలో కురవక ఇబ్బందులు పడుతున్న రైతు కుటుంబాల్లోని మహిళలు ఈ విధంగా అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు.

వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని గ్రామంలో ప్రతి ఒక్క మహిళ ఈ అభిషేకాల్లో పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

## రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ ఒంటేరు రవి బాబు







**నెల్లూరు, జూలై 13: జనసముద్రం జిల్లా ప్రతినిధి**

సమాచార హక్కు చట్టాన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమర్థవంతంగా అమలు చేసి, దరఖాస్తుదారులకు నిర్ణీత గడువులోగా సమాచారాన్ని అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ ఒంటేరు రవి బాబు సూచించారు.

సోమవారం నెల్లూరు పట్టణంలోని చెముడుగుంట జెడ్పీ హైస్కూల్, పంచాయతీ కార్యాలయం, విక్రమ సింహపురి యూనివర్సిటీ, విద్యుత్ భవన్, డీఈఓ కార్యాలయం, జిల్లా పరిషద్, డిపివో, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా కోర్టు, జిల్లా రిజిస్ట్రార్, డియంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, డిఎస్పీ, కలెక్టరేట్, తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) అమలుపై ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఆయా కార్యాలయాల్లో చట్టం అమలుకు సంబంధించి అధికారులు చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. సమాచార హక్కు దరఖాస్తుల నమోదు, పరిష్కారానికి సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లు, ఇతర సంబంధిత పత్రాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించే కీలకమైన చట్టమని పేర్కొన్నారు. చట్టం కింద అందిన దరఖాస్తులను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించి, దరఖాస్తుదారులకు పూర్తి సమాచారాన్ని అందించడం ప్రతి ప్రజా సమాచార అధికారి బాధ్యత అని తెలిపారు.

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి ( పి ఐ ఓ ), మొదటి అప్పీలేట్ అధికారి వివరాలను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా బోర్డు ప్రదర్శించాలని సూచించారు. సమాచార హక్కు చట్టానికి సంబంధించిన రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ సక్రమంగా నిర్వహించాలని, చట్టంలోని నిబంధనల మేరకు స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని కార్యాలయ నోటీస్ బోర్డులు, వెబ్‌సైట్లలోఅందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సమాచార హక్కు చట్టాన్ని అధికారులు

సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

తనిఖీల సందర్భంగా గుర్తించిన అంశాలపై సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేసి, లోపాలను వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. సమాచార హక్కు చట్టం అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కమిషనర్ రవి బాబు స్పష్టం చేశారు.

ఘన స్వాగతం కార్యక్రమానికి ముందు రాష్ట్ర సమాచార కమిషనర్ రవిబాబు జిల్లాలో పర్యటించేందుకు సోమవారం ఉదయం ఆర్ అండ్ బి అతిథి గృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ పి. వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పూల మొక్కను అందజేసి ఘన స్వాగతం పలికారు.

# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ సాధనకు నడుంబిగించిన వైసిపి

**నెల్లూరు, ప్రకాశం జిల్లాల జీవనాడి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సాధన దిశగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేసింది.**






**నెల్లూరు, జులై 13, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

సోమవారం నెల్లూరు జిల్లాలో వైస్సార్సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు టాస్క్ ఫోర్స్ సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి వైసిపి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వైఎస్ఆర్సిపి ఇతర నియోజకవర్గ సమన్వయకర్తలు ఈ సమావేశానికి హాజరై రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సాధన దిశగా భవిష్యత్తులో అవలంబించాల్సిన కార్యచరణపై చర్చించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతాంగ హక్కులను,చంద్రబాబు నాయుడు తెలంగాణకు తాకట్టుపెట్ట రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును అటకెక్కించారని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

స్వలాభం కోసం నదీ జలాలను, రాష్ట్ర హక్కులను తాకట్టు పెట్టడంలో చంద్రబాబుకు వెన్నుపోటుతో పెట్టిన విద్య అని చెప్పడంలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పెద్ద ఉదాహరణ గా చెప్పవచ్చన్నారు.

కృష్ణానది నికర జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుడితే, చంద్రబాబు నాయుడు దుర్మార్గపు రాజకీయాలతో ఆ ప్రాజెక్టును, తన స్వలాభం కోసం వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు.

ఈ ప్రాజెక్టు పూర్తయితే వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ఎక్కడ పేరు వస్తుందోనన్న దుర్బుద్ధితో చంద్రబాబు నాయుడు,ఈ విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టునులు నిలిపి వేసే విధంగా తెలంగాణ రైతాంగాన్ని రెచ్చగొట్టి.. కేసులు పెట్టించిన, నీచ సంస్కృతి చంద్రబాబు నాయుడుదని దుయ్యబట్టారు.

రాయలసీమ ఎత్తిపోతల పథకాన్న..ప్రభుత్వం తిరిగి ప్రారంభించే వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అలుపెరగనిపోరాటంచేస్తుందని,నేతలుతీర్మానించారు

# రూ.150 కోట్లతో ధవళేశ్వరం బ్యారేజి 117 గేట్ల ఆధునికీకరణ పనులకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు.

- **గోదావరి డెల్టా రైతాంగాన్ని ఆదుకుంటున్న రైతు బాంధవులు ముఖ్యమంత్రి చంద్రబాబు...**
- **ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**

**జనసముద్రం న్యూస్ కొత్తపేట**
**నియోజవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జులై.13.**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాతగా, రైతు పక్షపాతిగా, అధికారం అంటేనే బాధ్యతగా పేద ప్రజలకు సేవ చేయడానికి భగవంతుడు ఇచ్చిన అవకాశంగా భావిస్తూ నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రశంసించారు. ధవలేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీకి 117 నూతన గేట్ల ఏర్పాటు, మరమ్మత్తు పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టడం ఈ ప్రాంత రైతులు చేసుకున్న అదృష్టమని ఎమ్మెల్యే బండారు కొనియాడారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పిచ్చుకలంకలో ఏర్పాటు చేసిన రైతులతో ముఖాముఖి సభలో మంత్రులు నిమ్మల రామానాయుడు, పొంగూరు నారాయణ, వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్, ఎంపీ హరీష్ మాధుర్, జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, తన సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు ప్రసంగిస్తూ రైతు ఇరిగేషన్ శాఖామంత్రిగా ఉంటే ఆ శాఖ అద్భుతమైన పనితీరు కనబరుస్తుందని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును ప్రత్యేకంగా ప్రశంసించారు. నాడు కాటన్ మహాశయుడు సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు అన్నం పెడితే,ఈ బ్యారేజీని కాపాడటానికి నేనున్నాను అంటూ 117 గేట్ల ఆధునికీకరణ పనులు రూ.150 కోట్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టారని, ఈ ప్రాంత ప్రజల పట్ల రైతుల పట్ల ఆయనకున్న ప్రేమాభిమానాలకు ఇది నిదర్శనమన్నారు. వైసిపి గొడ్డలి




పార్టీ ప్రభుత్వంలో బ్యారేజ్ గేట్లకు గ్రీజు కూడా పెట్టలేదని, బేరింగ్లు కూడా బిగించలేదని, చిన్న చిన్న మరమ్మత్తులు కూడా చేపట్టకపోవడంతో బ్యారేజీ అస్తిత్వమే ప్రమాదంలో పడిందన్నారు.

ఈ అంశాన్ని గ్రహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్యారేజీకి ఎటువంటి ప్రమాదం జరగకూడదు, గోదావరి డెల్టా రైతాంగానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదనే ఆలోచనతో బ్యారేజీ ఆధునీకరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రైతాంగం పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టిసీమతో కృష్ణ డెల్టాకు ఊపిరి పోసారన్నారు. వెలుగోడు నిర్వాసితులకు పరిహారం అందజేసారన్నారు. పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నారని ప్రశంసించారు. నీటిపారుదల రంగానికి, రైతుల సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ఐదేళ్ల గొడ్డలి పార్టీ పరిపాలనలో రాష్ట్రంలో చేసిన ఆర్థిక అని విధ్వంసాన్ని, అరాచకాలను సరిదిద్దడానికి తన అపారమైన అనుభవంతో అనునిత్యం ముఖ్యమంత్రి శ్రమిస్తున్నారని, రాష్ట్రాన్ని చక్కదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నారని కొనియాడారు. సెంట్రల్ డెల్టాను కాపాడడానికి లొల్ల లాకుల పునర్నిర్మాణానికి నిధులు కోరితే వెంటనే రూ.74.20 కోట్లు మంజూరు చేశారని గుర్తుచేశారు. అందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అభినవ కాటన్ దొరలా, అపర భగీరథునిలా గోదావరి డెల్టా ఆధునికీకరణ పనులు సైతం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. కాటన్ ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థను కాపాడే శక్తి ముఖ్యమంత్రి చంద్రబాబుకి మాత్రమే ఉందన్నారు. బిందు సేద్యం, ప్రకృతి సేద్యం, వ్యవసాయ ఆధునికీకరణ అన్నదాత సుఖీభవ మొదలైన పథకాలతో అన్నదాతలకు అండగా నిలుస్తున్నారన్నారు. ఇంతటి మహోన్నత కార్యక్రమాన్ని చేపట్టిన ముఖ్యమంత్రికి, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా వాడపల్లి దేవస్థానం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే బండారు కోరారు. అలాగే పిచ్చుకలంకను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని, ఏటిగట్ల బలోపేతానికి నిధులు కేటాయించాలని, నదీపాత నివారణకు, కొత్తపేట రెవెన్యూ డివిజన్ కార్యాలయ నిర్మాణానికి వ్యవసాయ మార్కెట్ కు సంబంధించిన స్థలం కేటాయింపు, కొత్తపేట ఎమ్మార్వో కార్యాలయం నిర్మాణానికి నిధుల కేటాయింపు, వంతెనల నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. పేరూరు వై జంక్షన్ నుంచి రావులపాలెం జాతీయరహదారి వరకూ మధ్యలో ప్రతిపాదించిన జాతీయ రహదారిని త్వరితగతిన అభివృద్ధి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి ఈ పనులన్నీ చేపడతానని సానుకూలంగా స్పందించారు.

# వికసిత్ భారత్ జీ-రామ్-జీ ఉపాధిపై అవగాహన.



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.13.

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 9, 10 తేదీలలో బాపట్లలో నిర్వహించిన వికసిత్ భారత్ జీ-రామ్-జీ ఉపాధి శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో ఎండీ ఇమ్రాన్ శిక్షణలో పొందిన ముఖ్యాంశాలను మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఏపీవో నత్తా స్ఫూర్తితో పాటు సిబ్బందికి సోమవారం వివరించారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ జీ-రామ్-జీలిలి కార్యక్రమం యొక్క లక్ష్యాలు, గ్రామీణాభివృద్ధిలో దీని ప్రాధాన్యత, ప్రభుత్వ శాఖల సమన్వయంతో గ్రామ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసే విధానం, గ్రామ అవసరాలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడం, ప్రజల భాగస్వామ్యంతో సుస్థిర అభివృద్ధిని సాధించడం వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.

గ్రామాలను పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, మౌలిక వసతులు, విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, డిజిటల్ సేవలు మరియు జీవనోపాధి రంగాల్లో మరింత అభివృద్ధి చెందేలా ప్రతి అధికారి సమన్వయంతో పని చేయాలని సూచించారు. శిక్షణలో పొందిన మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా కార్యక్రమం లక్ష్యాలను విజయవంతంగా సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల ప్రజా పరిషత్ ఏపీవో, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరు పేదలకు అన్నదానం

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.13.



లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ సేవా భవన్‌లో సోమవారం నిరు పేదలకు అన్నదానం నిర్వహించారు.

గవిర్నేని లలితకుమారి జ్ఞాపకార్థం కుమారుడు సజ్జా సీతారామయ్య చౌదరి చేతుల మీదుగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో లయన్స్ చైర్మన్ కల్యాణపు నవాబు, సంత కమిటి చైర్మన్ వల్లభనేని వెంకట సుబ్బారావు చౌదరి, లయన్స్ ప్రతినిధులు విజయ్, రాజా, కొండయ్య, పరంధామయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శివ కళ్యాణం



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 13 ద్వారకా తిరుమల.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్ర పాలకునిగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో శివదేవుని కళ్యాణ
మహోత్సవం సోమవారం నేత్రపర్వంగా జరిగింది.
ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని వైభవంగా నిర్వహించిన ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు ఆలయ ముఖా మండపంలో ఏర్పాటు చేసిన వేదికపై గంగా, పార్వతి సమేత శివయ్య కళ్యాణమూర్తులను ఉంచి అర్చకులు పుష్పలంకారాలు చేశారు. శుభ ముహూర్త సమయంలో నూతన వధూవరుల శిరస్సులపై జీలకర్ర బెల్లం ధరింపజేసి మాంగల్య ధారణ, తలంబ్రాలు, మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి కళ్యాణాన్ని అత్యంత వైభవోపేతంగా జరిపారు.

# విద్యారంగ సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని నవులూరి విజ్ఞప్తి

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, జూలై 13;



నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

విద్యారంగంలో నెలకొన్న సమస్యలను, వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అలాగే పల్నాడు జిల్లా లో పాఠశాల విద్య నుంచి యూనివర్సిటీల విద్య వరకు అనేక సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయని, ప్రధానంగా సంక్షేమ వసతి గృహాలకు నిధులు కేటాయించక దశాబ్ద కాలంగా ఖాళీగా ఉన్న కుక్, కమాటి, వార్డెన్ పోస్టులు భర్తీ కాకపోవడం వలన విద్యార్థులకు తీవ్ర నష్టం జరిగి గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో డ్రాప్ అవుట్స్
పెరిగిపోతున్నాయని, డిగ్రీ, బీటెక్ పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రాక సర్టిఫికెట్ చేతికి అందక కళాశాల చుట్టూ తిరుగుతున్నారని, అన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ,పాలిటెక్నికల్ ఐటిఐ. కళాశాలలు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు విద్య అందుబాటులోకి తేవాలని శివారెడ్డి కోరారు. యూనివర్స్ లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు మూడు వేలకు పైగా ఖాళీగా ఉన్నాయని, పోస్టులు భర్తీ చేయకపోవడం వలన యూనివర్సిటీ విద్యార్థులకు ఉన్నత విద్య దూరమవుతుందని, ప్రభుత్వ బీసీ,ఎస్సీ,ఎస్టీ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు 2500 నుంచి 3000 రూపాయలకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి శివారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పేదలకు అండగా మెయిల్ క్రిష్ణారెడ్డి.




జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం.జులై.13.

మండలంలోని పేద కుటుంబాల వారికి మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల సేవలతో ఆర్ధిక చేయూతను అందించి...
వారి వారి రంగాల్లో ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు వారికి అండగా ఉంటున్నారని ఆ సంస్థ పీ4 ప్రాజెక్ట్ మేనేజర్ బి.చింతయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.రఘురామ్ పేర్కొన్నారు. పీ4(పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) ప్రాజెక్టులో భాగంగా క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆర్థికసాయంతో ఏపీఎంఏఎస్ ఆధ్వర్యంలో మండలంలోని వేమవరానికి చెందిన బండి ఆనందబాబుకు ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌కు రూ.37వేల యూనిట్‌ను మెయిల్ ప్రతినిధి చేతన్ చేతుల మీదుగా అందజేశారు. పేద కుటుంబాలకు మెయిల్ క్రిష్ణారెడ్డి ఈ సేవలను అందించి ఆయా కుటుంబాలకు కొత్త జీవితాలను ప్రసాదిస్తున్నారని ప్రముఖ గౌడ సంఘ నాయకుడు ఈడె వెంకట కష్ణారావు కొనియాడారు.

# డోకిపర్రు మహాక్షేత్రంలో వైభవంగా నవగ్రహ హోమం పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులుమనఃసంకల్పాల సిద్ధి కోసం ప్రత్యేక పూజలు








జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.13.

డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల మనఃసంకల్పాలు నెరవేరాలని, సర్వదోషాలు తొలగి ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ నవగ్రహ హోమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.
ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ పర్యవేక్షణలో జరిగిన ఈ హోమంలో పామిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హోమంలో పాల్గొని నవగ్రహ దేవతలకు విశేష ఆరాధనలు చేసి తీర్థప్రసాదాలు
స్వీకరించారు.
ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాలు గణపతి పూజ, పుణ్యాహవాచనం, కలశస్థాపనతో కొనసాగాయి. అనంతరం వేద మంత్రోచ్చారణల మధ్య నవగ్రహ ఆవాహనం నిర్వహించి, ప్రతి గ్రహానికి సంబంధించిన సమిధలు, ధాన్యాలు, ఔషధ ద్రవ్యాలు, నెయ్యితో హోమాహుతులు సమర్పించారు. అనంతరం పూర్ణాహుతి, మంగళహారతి నిర్వహించి భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు.
ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి పరాంకుశం శ్రీధర్ శర్మ మాట్లాడుతూ, నవగ్రహ హోమం అత్యంత శక్తివంతమైన వైదిక క్రతువులలో ఒకటని చెప్పారు. జన్మకుండలిలో ఉన్న గ్రహదోషాల ప్రభావం తగ్గి, ఆరోగ్యం, విద్య, ఉద్యోగం, వివాహం, సంతానం, వ్యాపారం వంటి రంగాల్లో ఎదురయ్యే ఆటంకాలు తొలగి శుభఫలితాలు కలగాలని కోరుకుంటూ ఈ హోమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. నవగ్రహాల అనుగ్రహంతో కుటుంబంలో సుఖశాంతులు నెలకొని,భక్తులమనోభీష్టాలుసిద్ధిస్తాయనిపేర్కొన్నారు.
నవగ్రహాలు మానవ జీవితంపై విశేష ప్రభావం చూపుతాయని, వాటిని ప్రసన్నం చేసుకునేందుకు శాస్త్రోక్తంగా నిర్వహించే నవగ్రహ హోమానికి విశేష ప్రాధాన్యం ఉందన్నారు. వేద మంత్రాలతో నిర్వహించే హోమం ద్వారా ఆధ్యాత్మిక శక్తి పెరిగి, గ్రహశాంతి కలుగుతుందని, సమాజంలో
సౌభాగ్యం, సిరిసంపదలు, శాంతి నెలకొనాలని ప్రార్థించినట్లు తెలిపారు.
హోమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతోకళకళలాడింది. భక్తులు పెద్ద సంఖ్యలోస్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు.

# శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి భక్తజన కోలాహలం







జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జులై.13.

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తండోపతండాలుగా దర్శించుకునేసరికి ఆ దేవస్థాన ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు తెలిపారు. తొలుత స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా క్యూలైనుల్లో అడుగడుగునా తాగునీరు వంటి కనీస వసతుల్ని నిర్వాహకులు బాపిరెడ్డి, భాస్కరమ్మ దంపతులు ఏర్పాటు చేశారు.

# అంబటి రాంబాబు పై నరసాపురం ఎమ్మెల్యే ఫైర్

- వైసీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోపోతే స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీకి 11 సీట్లు కూడా రావు
- నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్


నరసాపురం జూలై 13
జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్




నరసాపురం జనసేన పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పత్రికా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల యూట్యూబర్ రావణ తన "ప్రశ్న" యూట్యూబ్ ఛానల్ ద్వారా యువతను ప్రలోభపెట్టి నక్సలిజం వైపు తప్పుదోవ పట్టించేలా, మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వీడియోలు చేశారని పేర్కొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పై చేసిన ఆరోపణల నేపథ్యంలో ఉపా చట్టం కింద అతడిని అరెస్టు చేసి 14 రోజుల పాటు నెల్లూరు సెంట్రల్ జైలుకు రిమాండ్ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఇలాంటి వ్యక్తికి వైఎస్సార్‌సీపీ నాయకులు మద్దతు ఇవ్వడం ద్వారా ప్రజలకు ఏ సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించారు. గతంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చేసిన విధ్వంసక పాలనకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు తగిన గుణపాఠం చెప్పి 11 స్థానాలకు పరిమితం చేశారని, రాబోయే స్థానిక సంస్థలు మరియు మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రజలు మరింత స్పష్టమైన తీర్పు ఇస్తారని అన్నారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు కోటిపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా మత్స్యకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ దేసినీడి గంగాధర్, మొగల్తూరు సొసైటీ అధ్యక్షులు నిప్పులేటి తారకరామారావు, గంట కృష్ణ వాతాడి రమేష్ , గన్నబతుల దుర్గాప్రసాద్ మరియు నియోజకవర్గ నాయకులు జనసైనికులు వీర మహిళ తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల నియోజకవర్గంలో ఏం జరుగుతోంది బ్రహ్మానందరెడ్డి..? పేర్ల రాములు

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల రూరల్, జూలై 13;



పేర్ల రాములు, తాళ్ళపల్లి గ్రామస్తులు.



రామిశెట్టి సైదారావు.

కబ్జాలకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా ఆంధ్ర రాష్ట్రం లో ఏదైనా ప్రాంతం ఉందంటే, ప్రస్తుతం మాచర్ల నియోజకవర్గం పేరు వినిపిస్తోందని, మాచర్ల నియోజకవర్గంలో రోజురోజుకూ పెరుగుతున్న భూకబ్జాల పై మాచర్ల ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.
ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ప్రజలు తమ సొంత ఆస్తులను కూడా రక్షించుకోలేని పరిస్థితి మాచర్ల నియోజకవర్గంలో ఏర్పడింది. మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామంలో సుమారు ఏడు ఎకరాల భూమిని కబ్జా చేసిన కూటమి పార్టీకి చెందిన అనుచరుడు రామిశెట్టి సైదారావు అని తాళ్ళపల్లి వాస్తవ్యులు పేర్ల రాములు అన్నారు. వ్యవసాయ భూములు మాత్రమే కాదు చివరకు స్మశాన వాటిక భూములను కూడా ఆక్రమించుకున్న ఘనత మీ కూటమికే చెందుతుంది. ఎన్నో సంవత్సరాలుగా గ్రామం ఏర్పడిన నాటి నుంచి పశువులను కట్టేసుకునే స్థలాలు, గడ్డి వాములు పెట్టుకునే స్థలాలను అక్రమంగా కబ్జా చేయడం సరైనదేనా, బాధితులు ఈ విషయంపై ప్రశ్నించగా, వారిపై ఎదురు దాడులకు పాల్పడడం, "మీకు దిక్కున్న చోట చెప్పుకోండి" అంటూ బెదిరించడం, "నా వెనుక బ్రహ్మారెడ్డి ఉన్నాడు, మీకు చేతనైంది చేసుకోండి" అంటూ భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం. బాధితుల ఆవేదనను చూడండి. ఇలా నియోజకవర్గంలో వేల ఎకరాల భూములు కబ్జాలకు గురవుతున్నా ఎమ్మెల్యే ఎందుకు మౌనం వహిస్తున్నారు. మీ కనుసైగల్లోనే ఇవన్నీ జరుగుతున్నాయా? మీకు ఈ కబ్జాల్లో ఎంత వాటా ఉంది..?ఈ ఘటనలపై బాధితులకు మీరు ఏం సమాధానం చెప్పబోతున్నారు? బాధ్యులపై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని తాళ్ళపల్లి గ్రామస్తులు ఎదురు చూస్తున్నారని రాములు పేర్కొన్నారు.

# రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యం:-పొత్తూరి రామరాజు







**నరసాపురం జూలై 13 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం నియోజకవర్గం నరసాపురం మండలంలోనిసీతారామపురంనార్త్, సీతారామపురం సౌత్ రాజుగారి తోట గ్రామాల్లో చెందిన ఓల్డ్ ఛానల్,పంట కాలువల ద్వారాసాగునీరు సక్రమంగా అందకపోవడం, కాలువల పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో, ఎదుర్కొంటున్న సమస్యలను రైతులు నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు దృష్టికి తీసుకురాగా , హుటాహుటిన అక్కడికి చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. పంట కాలువలను పూర్తిస్థాయిలో పరిశీలించిన ఆయన, రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని వెంటనే తొలగించి, సాగునీరు నిరంతరాయంగా రైతుల పొలాలకు చేరేలా తక్షణ చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ, రైతుల సమస్యల పరిష్కారమే తమ మొదటి ప్రాధాన్యత అని అన్నారు. సాగునీరు సకాలంలో అందకపోతే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితి రాకుండా ప్రభుత్వం తరపున అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో తాగునీరు, సాగునీటి సరఫరాకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని సూచించారు. రైతులు కూడా పంట కాలువలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని,

ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటు అందించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ పశ్చిమగోదావరి జిల్లా డెల్టా ప్రాజెక్టు వైస్ చైర్మన్ గుబ్బల మాత్రాజు, కడలి కడలి మోహన్ రావు నీటి సంఘం అధ్యక్షులు. దొంగ శ్రీరామచంద్రుడు నాగిడి రాంబాబు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు, అకన సుబ్రహ్మణ్యం క్లస్టర్ ఇంచార్జ్ ప్రభుదాసు, మన్నే త్రిమూర్తులు, చినిమిల్లి గణేష్, త్రిమూర్తులు నీటిపారుదల శాఖ అధికారులు, స్థానిక రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్మిషన్ లేదు.. భయం లేదు: అక్రమ నిర్మాణాలకు అధికారుల పరోక్ష సహకారం?

### చట్టం చుట్టమేనా?: అనుమతులు లేని బిల్డింగ్‌లపై పంచాయతీ అధికారుల ఉదాసీనత!



**(రాజుపాలెం)(. జనసముద్రం )(నాయక్ )**

పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం చౌటపాపాయపాలెం గ్రామ పరిధిలో పిడుగురాళ్ల సత్తనపల్లి మధ్య హైవే పక్కనే ఐదు అంతస్తుల భారీ భవనం నిర్మాణం నిరంతరాయంగా కొనసాగుతుండటం రాజుపాలెం పరిసర ప్రాంతాల్లో తీవ్ర చర్చ అంశంగా మారింది హైవే పక్కన నిర్మితమవుతున్న ఈ భవనం అనుమతులతోనే నిర్మిస్తున్నారా? లేదా? అధికారుల కళ్ళముందే అక్రమ నిర్మాణం సాగుతుందా అనే ప్రశ్నలు స్థానికులను వెంటాడుతున్నాయి స్థానికుల కథనం ప్రకారం ఈ నిర్మాణానికి గ్రామపంచాయతీ పల్నాడు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పౌడ) నుంచి అవసరమైన అనుమతులు లేవని ఆరోపిస్తున్నారు అయినప్పటికీ నెలల తరబడి పనులు జోరుగా7 సాగుతున్న సంబంధిత అధికారులు నోటీసులు అందజేయడం తప్ప పనులు నిలిపివేయకపోవడం పై తీవ్ర అనుమానం తావిస్తుంది. సాధారణ ప్రజలు చిన్న ఇల్లు నిర్మించాలన్న అనుమతుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుంది ఒక్క అడుగు నిబంధనలు అధికమించిన నోటీసులు కూల్చివేత హెచ్చరికలు తప్పవు అలాంటిది హైవే పక్కన ఐదు అంతస్తుల భవనం నిర్మాణం జరుగుతున్న అధికారుల మౌనం పాటించడం వెనుక కారణం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఈ నిర్మాణం అధికార పార్టీకి సంబంధించిన వ్యక్తిదే అని ప్రచారం జరుగుతుంది అందుకే సంబంధిత శాఖలు చుచి చూడనట్టు వ్యవహరిస్తున్నాయా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి? చట్టం సామాన్యులకు మాత్రమే వర్తిస్తుందా? లేక అందరికీ సమానమా? అనే ప్రశ్న ఇప్పుడు ప్రజల్లో బలంగా వినిపిస్తుంది హైవే పక్కన నిబంధనలకు విరుద్ధంగా భవనాలు నిర్మించవద్దని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ వాటిని ఈ నిర్మాణంలో పాటించారా లేదా అన్న విషయంపై అధికారులు ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు సంబంధిత శాఖలు మౌనం విడకపోవడంతో అనుమానాలు మరింత7 బలపడుతున్నాయి అక్రమ నిర్మాణం పై పలుమార్లు పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో హైవేలపై నిర్మాణాలు ఎక్కువ అయ్యే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు ఈ నిర్మాణానికి సంబంధించి అన్ని అనుమతులు ఉన్నాయా? లేవా? ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిర్మాణం జరుగుతుందా లేదా అనేది జిల్లా యంత్రాంగం రెవెన్యూ శాఖ పంచాయతీ అధికారులు పల్నాడు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పౌడ సంయుక్తంగా సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన దిండి విద్యార్థులు

## -విద్యార్థులను సన్మానించిన ఉపాధ్యాయులు.

**జనసముద్రం న్యూస్ జూలై 13: డిండి**

హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఇటీవల మెగా కరాటే ప్రదర్శనలో 45 నిమిషాల పాటు నిరంతర విన్యాసాలతో వరల్డ్ గిన్నిస్ స్థాయిలో నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు పి.వైశాలి జి. అక్షిత తమ ప్రతిభ కనబరిచి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించారు.కనబరిచిన ప్రతిభకు ప్రశంస పత్రం అందుకున్నారు.కరాటే మార్షల్ట్స్ రంగంలో డిండి విద్యార్థులు సరికొత్త చరిత్ర సృష్టించారు.

ఈ సందర్భంగా డిండి టీజీ ఎంఎస్ ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి ఉపాధ్యాయులు గిన్నిస్ వరల్డ్ రికార్డు




కు ఎంపికైన విద్యార్థులను ఘనంగా సన్మానిస్తూ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు రామారావు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు కరాటే మాస్టర్ లక్పతి పాల్గొన్నారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram